ప్రజాశక్తి

శుక్రవారం 24 మార్చి 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

3850 ఎకరాల్లో పంట నష్టం

- అకాల వర్షం, పెనుగాలులుతో గొల్లుమంటున్న రైతులు
- జొన్న, మొక్కజొన్నకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి-గుంటూరు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి వల్ల గతవారం సంభవించిన అకాల వర్షం, పెనుగాలులతో గుంటూరు జిల్లాలో 3850 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. మండలాల వారీగా దెబ్బతిన్న పంటల వివరాలతో ప్రాథమిక అంచనాలు నమోదు చేసి, జిల్లా కలెక్టర్‌కు ఆమోదానికి పంపినట్లు తెలిసింది. ముఖ్యంగా దుగ్గిరాల, తాడేపల్లి, మంగళగిరి, పెదకాకాని మండలాల్లో అధిక నష్టం సంభవించింది. జొన్న, మొక్కజొన్నకు తీవ్ర నష్టం వాటిల్లింది. అరటి పంటకూ ఎక్కువ నష్టం వాటిల్లింది. పంట చేతికొచ్చే దశలో పంటలు దెబ్బతినటంతో రైతులు

2లో

పడిపోయిన మొక్కజొన్న పొలం వద్ద రైతు

చాపలైన పంట పొలాలు..!

ప్రజాశక్తి - నరసరావుపేట

ఇటీవల వానలు రైతులను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. గురువారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు నియోజకవర్గంలో చేతికొచ్చిన మొక్కజొన్న నేల వాలగా లోతట్టు భూముల్లో సాగు చేసిన మొక్కజొన్న పూర్తిగా నీటి పాలైంది. కాస్త మెరక భూమిలో సాగులో ఉన్న మొక్కజొన్న నేల వాలింది. మొక్కజొన్న సాగుకు రూ.15 వేలు ముందస్తు కౌలు చెల్లించగా కౌలు కూడా రాని పరిస్థితి నెలకొంది.

ఒక్కసారిగా వచ్చిన వడగండ్ల, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి నియోజకవర్గంలో సాగవుతున్న మొక్కజొన్న పంట, నూర్పిడి చేసి కళ్లాల్లో ఆరబెట్టిన మొక్కజొన్న పూర్తిగా తడిసి ముద్దయింది. రాత్రనక, పగలనక ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిందని అనుకునేలోపే కురిసిన వర్షానికి

2లో

నేలవాలిన అరటితోట

ఎమ్మెల్సీలుగా ఏసురత్నం, రాజశేఖర్

ఉత్కంఠ భరిత లెక్కింపులో తొలి ప్రాధాన్యతలోనే గెలుపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

చంద్రగిరి, ఏసురత్నం, మర్రి రాజశేఖర్

గుంటూరు, పల్నాడు జిల్లాలకు చెందిన చంద్రగిరి ఏసురత్నం, మర్రిరాజశేఖర్ ఎమ్మెల్సీలుగా గెలుపొందారు. ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవులకు గురువారం జరిగిన ఎన్నికల్లో వీరు విజయం సాధించారు. అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపుల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే వీరిద్దరు చెరి 22 ఓట్లు సాధించి విజయం సాధించారు.

మర్రి రాజశేఖర్ నాలుగుఏళ్లుగా ఈ పదవి కోసం వేచి ఉన్నారు. పార్టీ అధికార పదవి ఇవ్వకపోయినా పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వహిస్తూ రాజశేఖర్ క్రమశిక్షణతో ఉన్నారు. తాజాగా ఎమ్మెల్యేల కోటాలో ఆయనకు అవకాశం ఇవ్వడంతో ఎమ్మెల్సీగా గెలుపొందారు. 2004లో ఆయన తొలిసారిగా కాంగ్రెస్ మద్ధతుతో చిలకలూరిపేట నుంచి ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తరువాత 2009లో పోటి ఓడిచేసి ఓడిపోయారు. 2010లో వైసిపిలో చేరారు. నాలుగేళ్లు ఉమ్మడి గుంటూరు జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. 2018లో పాదయాత్రలో మర్రి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదివి ఇస్తామని వైఎస్‌జగన్ ప్రకటించారు. కానీ నాలుగేళ్ల పాటు ఇంతవరకు ఎటువంటి పదవి ఇవ్వకపోయినా ఆయన ఎక్కడా అసంతృప్తి వ్యక్తం చేయకుండా గుంభనంగా ఉండటంతో ఆయనకు ఎన్నికల సంవత్సరంలో ఎమ్మెల్సీగా అవకాశం దక్కింది. మంత్రి పదవి కూడా ఇస్తామని హామీ ఇచ్చినా ఇంత వరకు అవకాశం రాలేదు.

2019లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసిపి నుంచి పోటీ చేసిన చంద్రగిరి ఏసురత్నంకు మూడుసార్లు గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ పదవి ఇచ్చారు. బిసి కోటాలో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. చంద్రగిరి ఏసురత్నం సామాజిక తరగతికి చెందిన వారు పల్నాడులో ఎక్కువ మంది ఉండటంతో ఆయనకు అవకాశం దక్కింది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోనూ ఈ సామాజిక తరగతివారు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆయనకు ఎమ్మెల్యేగా ఓడిపోయినా ఎమ్మెల్సీగా అవకాశం దక్కింది. రిటైర్డు పోలీసు అధికారిగా ఆయనకు క్రమ శిక్షణ కలిగిన వ్యక్తిగా పేరుంది. దీంతో ఎంతో మంది సీనియర్లను పక్కన పెట్టి ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. వీరిద్దరికి రాజకీయ ప్రాధాన్యతతో సమీకరణలు ఎలా మారతాయన్నదీ వేచిచూడాల్సిందే.

29న ముగియనున్న డొక్కా, లోకేశ్ పదవీకాలం

ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యేల కోటా ఆరేళ్లుగా ఎమ్మెల్సీలుగా ఉన్న డొక్కా మాణిక్య వర ప్రసాద్, నారా లోకేష్ పదవీ కాలం ఈనెల 29తో ముగియనుంది. వీరి స్థానంలో నూతనంగా ఎన్నికైన మర్రి రాజశేఖర్, చంద్రగిరి ఏసురత్నం ఈనెల 29 తరువాత పదవీ బాధ్యతలను స్వీకరించనున్నారు.

పంట నష్టపోయిన అందరికీ పరిహారం

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు, తదితరులు

ప్రజాశక్తి - నరసరావుపేట

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన ఉగాది వేడుకల అనంతరం ఆయన మాట్లాడుతూ మార్చి 17 నుండి 20 వరకు పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాలలో అకాల వర్షాలు, గాలులకు అనేక వ్యవసాయ, ఉద్యాన పంట నష్టం వాటిల్లునట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పంట నష్టం నివేదికల కోసం సిఎం ఇప్పటికే ఆదేశించారని చెప్పారు. పల్నాడు జిల్లాలో అత్యధికంగా వరి, మిర్చి, మొక్కజొన్న, మామిడి, అరటి, మునగ సాగవగా వర్షాలకు ఇవి దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారని వివరించారు. నష్టంపై అధికారుల అంచనాలను సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంచుతారని తెలిపారు. ఈనెల మార్చి 30వ తేదీ వరకు పంటలు దెబ్బతిన్న రైతులు వారి వివరాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఇప్పటివరకు వ్యవసాయ శాఖకు అందిన సమాచారం మేర సుమారు 4500 ఎకరాల పంట నష్టం, ఉద్యాన శాఖ ద్వారా సుమారు 375 ఎకరాల పంట నష్టం జరిగినట్లు తెలిసిందన్నారు. పంట నష్టపోయిన ఏ ఒక్క రైతుకూ ఇబ్బంది లేకుండా ప్రభుత్వం తప్పనిసరిగా ఇన్‌పుట్ సబ్సిడీని నివేదిక అందిన నెల రోజులలోపు అందిస్తుందని చెప్పారు. రైతులకు జరిగిన నష్టాన్ని మొత్తం పరిహారం ఇవ్వకున్నా మూడు నెలల్లోపు కొంతమేర పరిహారం, సబ్సిడీపై విత్తనాలు, వ్యవసాయ సామాగ్రి, బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. ఏప్రిల్ ఒకటో తేదీన రైతు భరోసా కేంద్రాలలో పంట నష్టం వివరాలను తయారుచేసి, సోషల్ ఆడిట్ తర్వాత మూడవ తేదీన ప్రభుత్వానికి నివేదికను జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారా పంపుతామని వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మాచర్లతో పాటు ఇతర ప్రాంతాల్లో గొర్రెలు మృతిచెందినట్లు తెలిసిందని, పశుసంవర్ధక శాఖ ద్వారా వాటి నివేదికలను ఆధారంగా పరిహారం ఇస్తామని చెప్పారు. మంత్రివెంట కలెక్టర్ ఎల్.శివంకర్, జెసి శ్యామ్‌ప్రసాద్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సాయి మార్కొండారెడ్డి ఉన్నారు.

గుంటూరులో నివాళులర్పిస్తున్న సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

4,5లో

భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

నరసరావుపేటలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

28 నుంచి జిల్లెళ్ళమూడి అమ్మ శతజయంతి వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

బాపట్లజిల్లా జిల్లెళ్లమూడిలో ఈనెల 28 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జిల్లెళ్ళమూడి అమ్మ (అనసూయాదేవి) శతజయంతి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మేనేజింగ్ ట్రస్టీ పమిడిపాటి గిరిధర్ కుమార్, విశ్రాంత అధ్యాపకులు, ప్రముఖ ప్రవచకులు మల్లాప్రగడ శ్రీమన్నారాయణ తెలిపారు. గురువారం విజయవాడలోని కౌతా కళావేదికలో వారు మీడియాతో మాట్లాడుతూ 1923లో జన్మించిన అనసూయాదేవి వివాహానంతరం 1940లో జిల్లెళ్ళమూడిలో స్థిరపడి తన సేవా కార్యక్రమాలతో ఆ కుగ్రామానికి ఎనలేని ఖ్యాతి తెచ్చి జిల్లెళ్ళమూడి అమ్మగా జగ ద్విఖ్యాతి చెందారని, ఉచిత విద్యాబోధన అందించేందుకు జిల్లెళ్ళమూడి అమ్మ నెలకొల్పిన మాతశ్రీ ఓరియంటల్ కళాశాల, కుల మతాలకు అతీతంగా అందరికీ అన్న ప్రసాదం అందించే అన్నపూర్ణాలయం, వైద్యసేవలకోసం మాతశ్రీ మెడికల్ సెంటర్, వృద్ధుల ఆదరణాలయం ఇప్పటికీ విశ్వ జనని ట్రస్ట్ నిర్వహిస్తూ వస్తున్నారని అన్నారు. శతజయంతి సభల్లో కుర్తాళం పీఠాధిపతులు శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ స్వామి, శ్రీ విశ్వయోగి విశ్వంజీ, బెంగుళూరు కైలాసాశ్రమ పీఠాధిపతులు శ్రీ జయేంద్రపురిస్వామి, గన్నవరం భువనేశ్వరీ పీఠాధిపతులు శ్రీ కమలానందభారతీ స్వామి అనుగ్రహ భాషణ చేస్తారని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా గరిమెళ్ళ బాలకష్ణ ప్రసాద్, చెన్నై లలితానందినీ సిస్టర్స్, ఈమని కల్యాణి, చారుమతీ పల్లవి స్వరసుమాంజలి సమర్పిస్తారని చెప్పారు. ముదపాక బాల సుందరం హరికథ, మిరియాల బాలాజీ బాబు బుర్రకథ తదితర కార్య క్రమాలు ఏర్పాటు చేశామన్నారు. అమ్మ శతజయంతి సందర్భంగా 108 ప్రదేశాలలో ఉగాది రోజున అన్నదానం నిర్వహించామన్నారు. అమ్మ తత్త్వాన్ని వివరించే విశిష్ట సంచికలను,వివిధ గ్రంథాలను జిల్లెళ్ళమూడిలో ఆవిష్కరిస్తా మన్నారు.

మీడియా సమావేశంలో గిరిధర్ కుమార్, శ్రీమన్నారాయణ

కరపత్రాలు పంచుతున్న సాంబిరెడ్డి

రేపు పాడి రైతుల సమావేశం

ప్రజాశక్తి-తెనాలి

ఈనెల 25న ఐతానగర్ పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో ఉదయం పదిన్నర గంటలకు పాల రైతులకు అవగాహన సదస్సు జరుగుతుందని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి చెప్పారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఐతానగర్ లో ఆయన ఆవిష్కరించి, పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీటరుకు నాలుగు రూపాయలు డెయిరీలు బోనస్ ఇవ్వాలన్నారు. పాల రైతులకు సంబంధించి ప్రభుత్వ పథకాలు ప్రోత్సాహకాలపై పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు బి.నాగిరెడ్డి వివరిస్తారని చేశారు. పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలన్నారు కార్యక్రమంలో అత్తోట కమల, మేకల భాస్కరరావు, తెనాలి సుశీల, టి.పరిమళ,సిహెచ్ మారతమ్మ, టి.మేరిమ్మ, ఎం.సరోజిని, అనసూర్య, నాగేశ్వరరావు, రజని పాల్గొన్నారు.

విజయం సాధించిన జట్టు

కబడ్డీ విజేత ఎఎం రెడ్డి ఫార్మసీ కళాశాల జట్టు

ప్రజాశక్తి - నరసరావుపేట

మండలంలోని పెట్లూరివారిపాలెం పరిధిలోని గల ఎఎం.రెడ్డి కళాశాలలో ఎఎంఆర్ ఇగ్నైటెడ్ మైండ్స్-2కె23 ఫెస్ట్ సందర్భంగా క్రీడా పోటీలూ నిర్వహిస్తున్నారు. కబడ్డీలో ఎఎం. రెడ్డి ఫార్మసీ కళాశాల, జొన్నలగడ్డ సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ఫైనల్ మ్యాచ్‌కు అర్హత సాధించాయి. ఈ రెండు జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్‌లో ఎఎం.రెడ్డి ఫార్మసీ కళాశాల విజయం సాధించింది. ఈ విజయం ద్వారా ఫార్మసీ కబడ్డీ విభాగంలో ఎఎం.రెడ్డి ఫార్మసీ కళాశాల ఫెస్ట్ విజేతగా నిలిచింది. క్రికెట్ లీగ్ దశలో గుంటూరుకు చెందిన కిట్స్ కాలేజ్, తిరుపతికి చెందిన శ్రీ విద్యానికేతన్ కళాశాలలో పోటీ పడగా శ్రీ విద్యానికేతన్ విజయం సాధించింది. మరొక మ్యాచ్లో ఎఎం.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, నరసరావుపేట ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మధ్య మ్యాచ్‌లో నరసరావుపేట ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విజయాన్ని సాధించింది. పోటీలను ఎఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.విజయ్ పర్యవేక్షిస్తున్నారు. ఎఎం.రెడ్డి విద్యా సంస్థల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయకృష్ణ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - మాచర్ల

మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు పుట్టిన రోజు వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వ హించారు. మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డుప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువ కుడు మృతి చెందిన ఘటన మండలంలోని మాదల వద్ద అమూల్ పాల కూలింగ్ కేంద్రం వద్ద గురువారం చోటుచేసుకుంది.మండలంలోని పలుదేవర్లపాడు గ్రామానికి చెందిన గొర్రెపాటి వెల్లంగిణి బాబు(24) సత్తైనపల్లి నుంచి పలుదేవర్లపాడు గ్రామం వెళుతుండగా మాదల అమూల్ పాల కూలింగ్ కేంద్రం వద్దకు రాగానే గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన స్తానికులు వెల్లంగిణి బాబును సత్తైనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించగా చికిత్స అందజేసే లోపే మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బాలిక అదశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి -మేడికొండూరు: మైనర్ బాలిక అదృశ్యంపై మేడి కొండూరు పోలీసులు కేసు నమోదు చేశారు. మేడికొండూరు మండలం గుండ్ల పాలెం గ్రామానికి చెందిన దొప్పలపూడి మల్లీశ్వరి కుమార్తె మైనర్ బాలిక మహిమ కుమారి కుమారి, 8వ తరగతి వరకు చదువుకుంది. ఇప్పుడు చదువు మానివేసి, మిర్చి కూలి పనులకు వెళుతోంది. ఈనెల 22వ తేదీ ఉదయం 11 గంటలకు గ్రామస్థులతో కలిసి మిర్చి పనికి వెళ్లింది. మధ్యాహ్నం 3గంటలకు ఫిర్యాది కుమార్తె తనకు గుండె నొప్పిగా ఉందని, ఇంటికి వెళుతున్నానని కొటికాల ఇంద్రతో చెప్పి ఇంటికి వెళ్ళింది. కొంత సమయం గడి చినప్పటికీ బాలిక ఇంటికి వెళ్ళలేదు. ఆమె ఆచూకీ కోసం బంధువుల వద్ద కు వెళ్లినా ఫలితం లభించలేదు. దీంతో, కుమార్తె అదృశ్యమైందని ఆమె తల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మేడి కొండూరు పోలీసులు బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

స్వచ్ఛత అవార్డులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో పారిశుద్యం ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చూపిన మహిళలకు స్వచ్ఛత అవార్డులు ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు తెనాలి పురపాలక సంఘం కమిషనర్ ఎం జస్వంత్ రావు గురువారం ప్రకటన విడుదల చేశారు.ఆసక్తి కల్గిన మహిళలు మార్చి 24వ తేదీ లోపు తెనాలి పురపాలక సంఘం కార్యాలయంలో తమ పూర్తి పేరు, చిరునామా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు అవార్డులను ప్రదానం చేయనున్నట్లు తెలి యజేశారు.

గ్రామ వాలంటీర్ల భర్తీకి దరఖాస్తులు

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని రెండు గ్రామాలలో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటరీ రెండు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేడికొండూరు ఎంపీడీవో ఎం శోభారాణి గురువారం తెలిపారు. మేడికొండూరు1 సి10 లో ఓసి, పేరేచర్ల4లో సి10 లో ఎస్సీ, రఘు గాను రిజర్వేషన్ ప్రాతిపదికన దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండి 18 సంవత్సరాలు నిండిన దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు స్వీకరణ ఈనెల 24 న, దరఖాస్తులు పరిశీలన ఈనెల 28వ తారీకు ఉంటుందని తెలిపారు. మౌఖిక పరీక్ష ఈనెల 29వ తారీకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

టిడిపి విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-మంగళగిరి

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ విజయం సాధించింది. దీంతో గురువారం రాత్రి మంగళగిరిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. టిడిపి నాయకులు పి శ్రీనివాసరావు, షేక్ రియాజ్, టి జానకి దేవి, గోశాల రాఘవ, భోగి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగొద్దని మందలించారని ఆత్మహత్య

ప్రజాశక్తి - యడ్లపాడు

పురుగుల మందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం..ఎడ్లపాడు మండలం మైదవోలుకు చెందిన వెలంగిని రాజు దంపతులకు ముగ్గురు సంతానం. వీరిలో చిన్నవాడు పచ్చల మాధవ (18) కూలి పనులు చేసుకుంటాడు. సోమవారం ఉదయం అతను మద్యం సేవించి ఇంటికి వెళ్లిన క్రమంలో తల్లిదండ్రులు మందలించారు దీంతో మనస్థాపం అతను, మద్యంలో పురుగుమందు కలుపుకొని తాగాడు. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు, అతన్ని గుంటూరు సమగ్ర ప్రభుత్వాసుపత్రికి తంలించారు. చికిత్స పొందుతున్న అతను బుధవారం ఉదయం మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని ఎస్సై పైడి రాంబాబు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్‌షాక్‌తో గొర్రెల కాపరి మృతి

ప్రజాశక్తి-నాదెండ్ల

విద్యుత్ షాక్ తో గొర్రెల కాపరి మృతి పండగ రోజు ఆ కుటుంబానికి విషాదాన్నే మిగిల్చింది విద్యుత్ షాక్ తో గొర్రెల కాపరి మతి చెందిన సంఘటన మండల కేంద్రమైన నాదెండ్ల లో బుధవారం చోటు చేసుకుంది నాదెండ్ల ఎస్ఐ ఆవుల భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం నాదెండ్ల గ్రామానికి చెందిన గోరంట్ల వెంకట్రావు 40 రోజు మాదిరిగానే బుధవారం పండగ రోజు కూడా గొర్రెలను తోలుకొని అప్పాపురం పొలం వెళ్ళాడు ఆ పొల అప్పాపురం గ్రామానికి చెందిన పథకమూరి శ్రీను అతని పొలంలో మొక్కజొన్న పంట ఉన్నది ఆ పంటకు సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేశాడు అనుకోకుండా వెంకట్రావు అ సోలార్ విద్యుత్ వైర్లు తగలగానే కరెంటు షాక్ తో పడిపోయాడు అతన్ని పొలాల్లో ఉన్నవాళ్లు చిలకలూరిపేట వైద్యశాలకు తరలించారు డాక్టర్ల పరిక్షించి వెంకట్రావు మతి చెందినట్లు తెలిపారు మతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు నాదెండ్ల ఎస్ సి కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

3850 ఎకరాల్లో పంట నష్టం

(మొదటి పేజీ తరువాయి)

ఘొల్లుమంటున్నారు. మొక్కజొన్న పంట దుగ్గిరాల మండలంలో 1250 ఎకరాలు, తాడేపల్లి మండలంలో 425 ఎకరాలు, మంగళగిరి మండలంలో 1250 ఎకరాలు, పెదకాకాని మండలంలో 125 ఎకరాల్లో మొత్తం 3,125 ఎకరాల్లో నష్టం వాటిల్లింది. మొక్కజొన్న పంటపై ఎకరాకు సుమారు రూ.30 వేల నుండి రూ.40 వేల వరకూ పెట్టుబడి పెట్టామని, ఇప్పుడు సగం పెట్టుబడి అయినా వస్తుందో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళగిరిలో 250 ఎకరాల్లో నష్టం వచ్చింది. మంగళగిరి, తాడేపల్లిలో, దుగ్గిరాల మండలాల్లో 520 ఎకరాల్లో అరటి పంట దెబ్బతిన్నంది. ఇతర కూరగాయ పంటలు, అక్కక్కడా మిర్చి పంటలకు కొద్దిమేర నష్టం వాటిల్లింది. అరటి, మొక్కజొన్న, జొన్న పంటలు పెనుగాలులకు పూర్తిగా నేలకొరిగాయి.

పెదనందిపాడు, ప్రత్తిపాడు పలు చోట్ల మిర్చి పంట కొద్దిమేర దెబ్బతిన్నది. అయితే అధికారిక లెక్కల్లో మాత్రం మిర్చి నష్టానికి చూపించలేదు. పెదనందిపాడు మండలంలో కాయదశలో ఉన్న శనగ పంట దెబ్బతిన్నది. అంతర పంటలుగా వేసిన మినుము, పెసర కూడా కొన్నిచోట్ల దెబ్బతిన్నాయి. కాగా అటు పల్నాడు జిల్లాలో వడగండ్ల ధాటికి వరిగింజలు రాలిపోయాయి. మొక్కజొన్న, అపరాలకు నష్టం వాటిల్లింది. గురువారం కూడా వర్షాలు కొనసాగటంతో రైతులు ఆందోళణలో ఉన్నారు. పంట నష్టం సంభవించిన రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని రైతు సంఘం, కౌలు రైతు సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

చాపలైన పంట పొలాలు..!

(మొదటి పేజీ తరువాయి)

మొక్కజొన్న నేల వాలడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. అప్పులు చేసిన పంట వానపాలై తాము నట్టేట మునిగామని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

రూ.లక్షన్నర పంట నేలపాలైంది

ఏరువ కోటిరెడ్డి, రైతు, అల్లూరివారిపాలెం.

నాలుగెకరాల్లో అరటి, బొప్పాయి, జామ, సీతాఫలం తోటలను సాగు చేపట్టాను. మరో 20 రోజుల్లో కోతకు రావాల్సిన అరటి తోట 80 శాతర దెబ్బతినగా మిగిలిన పండ్ల తోటలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అరటి పంట చూసి కొనుగోలు చేసేందుకు ఇటీవల వ్యాపారులు వచ్చి వెళ్లారు. అకాల వర్షం దెబ్బకు రూ.1.50 లక్షల అరటి పంట నేల పాలైంది.

యువకుల నిర్లక్ష్యం- కూలికి గాయాలు

ప్రజాశక్తి - చేబ్రోలు

నిర్లక్ష్యంగా స్కూటీ నడిపి యువకులు, సైకిల్ పై వెళుతున్న వ్యక్తిని ఢీకొనడంతో అతని తలకు తీవ్ర గాయాలు కావడంతో 108 లో గుంటూరు జనరల్ ఆసుపత్రికి తరలించారు..నారాకోడూరు గ్రామం తెనాలి రోడ్డులో ఎన్టీఆర్ బొమ్మ దగ్గర రోజువారి పని ముగించుకొని తిరిగి ఇంటికి సైకిల్ పై వస్తున్న మురికిపూడి ప్రసాద్‌ను, రెండు స్కూటీలపై వస్తున్న యువకులు నిర్లక్ష్యంగా నడిపి అతని వాహనాన్ని బలంగా ఢీకొట్టారు. దీంతో సైకిల్ పైనుంచి ప్రసాదు రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఒక పన్ను ఊడిపోయింది. అపస్మారక స్థితిలో ఉన్న ప్రసాద్ ని గుంటూరు జనరల్ ఆసుపత్రికి 108 లో తీసుకెళ్లారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది .

600 లీటర్ల నాటుసారా పట్టివేత - నిందితులు పరారు

ప్రజాశక్తి - మాచర్ల

వెల్దుర్తి మండలం రామచంద్రా పురంతండా సమీపంలో 600 లీటర్ల నాటుసారాను పట్టుకున్నట్లు ఎస్.ఇ.బి సిఐ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో గురువారం సాయంత్రం సిఐ ప్రసాద్‌రెడ్డి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తమకు అందిన ముందుస్తు సమాచారంతో వెల్దుర్తి పోలీసులతో కలిసి రామచంద్రాపురం తండా సమీపంలోని అటవీ ప్రాంతంలో గాలింపులు చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ నుండి వచ్చిన 30 క్యాన్లలో 600లీటర్ల నాటుసారాను తరలించేందుకు సిద్దంగా ఉందన్నారు. తమని, పోలీసులను గమనించిన నిందితులు సారాను వదిలి పరారు అయినట్లు తెలిపారు. తాము సదరు నాటుసారాని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నాటుసారాను తెలంగాణ ప్రాంతం నుండి క్రిష్ణా నది మీదగా ఆంధ్రాలోకి తీసుకోచ్చినట్లు తాము భావిస్తున్నట్లు సిఐ తెలిపారు. ఎట్టి పరిస్థితులలో నిందితులను ఆరెస్టు చేస్తామని సిఐ హెచ్చరించారు. తెలంగాణ నుండి నాటుసారా, మద్యం బాటిళ్ళను తీసుకు వచ్చే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని సిఐ స్పష్టం చేశారు. గతంలో ఎన్నడు ఇంత పెద్ద మొత్తంలో నాటుసారా పట్టుబడ లేదని వివరించారు. నాటుసారా త్రాగటం హనికం॑మన్నారు. ప్రజలు నాటుసారా త్రాగి తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని హెచ్చరించారు. దాడులలో తమ సిబ్బందితో పాటు వెల్దుర్తి పోలీసులు పాల్గొన్నట్లు సిఐ తెలిపారు.

పేపరు ప్రకటన
మహారాజశ్రీ 13వ అదనపు జిల్లా జడ్జి : నరసరావుపేట
I.A.15/2022 in AS 37/2015

Between :
Tadepalli Nageswara Rao ...Petitioner / Appellant
1) Somepalli Kondamma & Others ... Respondents

To,
R2: Somepalli Venkateswara Rao, S/o Chinna Kotaiah, R/o Turumella (V), Rompicherla (M), Palnadu (Dist.)

పిటీషనరు మీపై అప్పిల్ పరిష్కార నిమిత్తం అప్పిల్ దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోనందు వలన కోర్టువారు ఈ ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు వేసియున్నారు. కావున మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ ది.28-4-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయటమైనది.

వాయిదాతేది : 28-4-2023
(శ్రీ కోర్టువారి అనుమతితో)

శ్రీ ఎం.నాగేశ్వరరావు,
అడ్వకేట్, నరసరావుపేట.

కోర్టు నోటీసు
మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,
I.A.No:139/2021 & I.A.No: 140/2021 & I.A.No:141/2021 in I.A No:18/2019 in O.S.No:500/2015

బ్విన్:
యంపడాల కృష్ణ కుమారి...పిటీషనరు/1వ ప్రతివాది
ఎదిరి
గోట్టిపాటి ప్రసన్న రవి బాబు (వాది) వగైరాలు .....రెస్పాండెంట్స్

టు,
R-13: జోన్నకూటి అనురాధ,భర్త. లవ కుమార్, R/o.LIG 227,A.P. హౌసింగ్ బోర్డు కాలనీ, నల్లపాడు రోడ్డు, గుంటూరు (సిటీ & జిల్లా)
R-16: ధనిపిశెట్టి శ్రీ లక్ష్మి, భర్త.శ్రీనివాస రావు, C/o. P.రాజయ్య, హౌస్ నెం:1-71, సమర నగర్, బోడ్డుప్పల్, రంగా రెడ్డి జిల్లా.

పై నెంబరు దావాలోని I.A.No:139/2021 & I.A.No: 140/2021 & I.A.No:141/2021లలో 13 & 16 వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:24-03-2023న ఉ. గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టునందు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:24-03-2023

వి.గణేష్ కుమార్,
పిటీషనరు/1వ ప్రతివాది తరపు అడ్వకేట్,
గుంటూరు. సెల్:9052003857

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 974 / 2021
O.S.No. 653 / 2021

తెనాలి అరుణ - పిటిషనర్
-Vs-
పెరుగు విజయలక్ష్మి
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్

To,
R1- **పెరుగు విజయలక్ష్మి,** W/o Late **నిరంజన్ కుమార్,**
R2- **పెరుగు పూజిత దివ్య,** D/o Late **నిరంజన్ కుమార్,**
R3- **పెరుగు లాలస,** D/o Late **నిరంజన్ కుమార్,**
R1 to R3 R/o శ్రీ శ్రీనివాస రెసిడెన్సీ, ఫ్లాటు నెంబరు 102, అలహాబాద్ బ్యాంకు దగ్గర, కుంచనపల్లి గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా.

అమ్మా,
పై నెంబరు పిటిషన్ నందు పిటిషనర్, మీ మీద పిటిషన్‌ను దాఖలు చేసియుండుట వలన మీరు స్వతహాగా గానీ, మీ నుంచి సంపూర్ణముగా సంజాయిషీ పొందిన లాయర్ ద్వారా గానీ సదరు పిటిషన్ ప్రత్యుత్తరములు చెప్పగలందులకు **తే06-04-2023దిన** వాయిదా వేయబడి ఉన్నది. కావున పై తేదీన **ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టువారి ఎదుట హాజరై మీ సంజాయిషీని వ్రాతమలకంగా తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీ యందు మీరు హాజరు కాకుండా తప్పినయెడల మీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.

వాయిదా: **06-04-2023**
(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
పిటిషనర్ తరపు అడ్వకేట్లు
కందుకూరు-523105
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No. 324/22

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER. ... Petitioner/Disputant
AND
Noolu Srinu and Others .... Respondents/Opponents

To,
Respondents/Opponents No.3
Mr. Gaddam Venkateswarlu s/o Subbarao, D.No 26-19-153, AT Agraharam, 4th Lane, Guntur, Guntur, Collectorate, Guntur (Dist)

పై నెంబర్ పిటిషన్ నందు నీవు 3వ రెస్పాండెంట్ అయి ఉన్నావు. పై పిటిషన్ లో కోర్టు నుండి నోటీసులు నీకు పంపియున్నను తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై పిటిషన్ లో నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది. 25-03-2023 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా కానీ లేదా నీ వకీలు ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు ఉంటే తెలుపుకొనవలసినది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

ఇట్లు.
P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

Court Notice
IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S.No:352 / 2019

Between:
State Bank of India, RACPC ,Guntur, (Previously State Bank of Hyderabad, Arundelpet Branch, Guntur amalgamated into State Bank of India)Rep.by its Manager-Recovery ..... Plaintiff
AND
Kanikaram Veera Swamy & Another ... Defendants

To,
D-1: Kanikaram Veera Swamy, S/o.Venkata Subba Rao,
D-2: Kanikaram Sri Lakshmi, W/o.Veera Swamy, Both are R/o.# 4-20-34/1, Behind Chalapathi School, 4 th line, Navabharath Nagar, Guntur.

పై నెంబరు దావా లో ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు/ సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:18-04-2023 న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:18-04-2023

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్రనగర్, గుంటూరు.
సెల్: 9849084816

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 204/2018 ఐ.ఏ. నెం. 153/2021

బిట్వీన్ :
బచ్చు వెంకట కృష్ణమోహన్ ... ప్లెయింటిఫ్/ పిటీషనర్
మరియు
కంచర్ల జ్యోత్స్న ... డిఫెండెంట్/రెస్పాండెంట్

టు
కంచర్ల సువర్చల, భర్త: వెంకటరావు,
పాత ఆంధ్రాబ్యాంకు వీధి, భట్టిప్రోలు మండలం.

పై నెంబరు దావాను, వాది తనకు రావలసిన బాకీ నిమిత్తం ప్రతివాదులు/ రెస్పాండెంట్స్ మీద దాఖలు చేయగా అందులో కంచర్ల సువర్చల, భర్త : వెంకటరావు అను ఆమెను 4వ ప్రతివాదిగా చేర్చమని పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టువారు పలుమార్లు నోటీసు పంపగా మీరు నోటీసును తీసుకొని కూడా కాలయాపన చేయుచున్నారని అందుకుగాను ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా 31-3-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేదా లాయరుగారి ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు ఏమైనా వున్నయెడల తెలుపవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

వాయిదాతేది : 31-3-2023
శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఆర్డర్ వేయబడినది.

కందెపు కృష్ణమూర్తి,
న్యాయవాది,
శ్రీ కాంప్లెక్స్, అరండల్‌పేట,
నరసరావుపేట.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన గుంటూరుజిల్లా, మంగళగిరి మండలం, మంగళగిరి పట్టణం, పాత మంగళగిరి బోసుబొమ్మ సెంటర్, డోర్ నెం. 9-65 కాపురస్తుడు నందం సాంబశివరావుగారి కుమారుడు నందం సదాశివరావుగారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్ తల్లిగారైన నందం సాంబశివరావుగారి భార్య నందం సామ్రాజ్యం గారు ది. 12-04-1999వ తేదీన మాదు జానికమ్మ వగైరాల వలన మంగళగిరి గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 146/2ఎ1, సర్వే నెంబర్ 176/బి1లో గల పొలమును క్రయం పొంది శ్రీ మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ గారి ఆఫీసులో 1వ పుస్తకం దస్తావేజు నెంబర్ 1528/1999 రుగా రిజిష్టర్ కాబడిన ఆస్థి మరియు వారి స్వార్జితమైన మరికొంత ఆస్థి వెరసి య.1.56 సెంట్లు భూమి సదరు నందం సామ్రాజ్యం గారికి చెంది, వారి స్వాధీనానుభవ హక్కు భుక్తములలో వుండివుండగా, వారి వయస్సు పెద్దది అగుట వలన మరియు ఆరోగ్యస్థితి సరిగా లేనందున "జాతస్య మరణం ధృవం" అను ఆర్యోక్తిని అనుసరించి వారి తాలూకు స్థిరాస్తుల గురించి మరియు వారి జీవిత అనంతరం జరుగవలసిన ఏర్పాట్లను దృష్టిలో పెట్టుకొని తదనుగుణంగా ఏర్పాటు చేయదలచి వీలునామాని ది. 28-07-2017వ తేదీన శ్రీ మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ గారి ఆఫీసులో ద.నెం. 116/2017రుగా రిజిష్టర్ చేయించినారు. తదనంతరం నందం సామ్రాజ్యం గారు ది. 16-07-2020వ తేదీన మరణించియున్నారు. కావున పై తెలిపిన వీలునామా ద్వారా నా క్లయింట్ అయిన నందం సదాశివరావు గారికి ఈ క్రింది షెడ్యూలు ఆస్తి సంక్రమించి వున్నది. సదరు ఆస్థికి సంబంధించి, పట్టాదారు పాస్ పుస్తకములును నా క్లయింటు పేరున అప్లయ్ చేసుకొనుటకు ఎవరికైనా, ఏ విధమైన క్లయిములు గాని, ఎటాచ్‌మెంట్లుగాని, అభ్యంతరములుగాని వున్న యెడల రిజిష్టర్ పోస్టు విత్ ఎక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా ఈ క్రింది అడ్రస్‌కు ఈ ప్రకటన తేదీ నుండి పది రోజులలోపుగా తెలియజేయ గలరు. లేని యెడల ఆ పై వచ్చు క్లయిమ్‌లు గాని, ఎటాచ్‌మెంట్లుగాని, అభ్యంతరములు గాని నా క్లయింట్‌ను బైండ్ చేయజాలవని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూల్ : గుంటూరుజిల్లా, మంగళగిరి గ్రామ సబ్ డి. యిలాకా, మంగళగిరి మున్సిపల్ ఏరియాలో చేరిన మంగళగిరి రెవిన్యూ గ్రామం తాలూకు సర్వే నెం. 146/2ఎ1, 176/బి1, తాలూకు య.156 సెంట్లు మరియు యావత్తు లీజ్‌మెంట్ హక్కులతో సహా...

ఇట్లు
వంగర కిషోర్,
అడ్వకేట్,
రాజీవ్ సెంటర్, మంగళగిరి.
సెల్ : 9963993838

In the Court of the IInd Additional District & Sessions Judge (MACT), Amalapuram, East Godavari District
<u>M.V.O.P. No. 45/2022</u>

Between:
Battula Syamala and others ***...Petitioners***
AND
Dhandika Bapuji Rao and others ***...Respondents***

Notice to Respondent:
R-4: Nandigama Lakshmikanth, S/o. Naga Raju, Hindu, age 40 years, Door No. 9-272, Yarrapalem Center, Mangalagiri, Guntur District, Pin: 522503 (Owner of Maruti Swift Dzire Car bearing Regd. No. AP 37 BU 3979)

In the above M.V.O.P. No. 45/2022 the 4th respondent hearing date stand posted to **27-04-2023 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.

Hearing date: 27-04-2023

N.RAJASEKHAR, Advocate
Amalapuram, E.G.Dt., A.P
Cell: 9849193665
Amalapuram
15-03-2023

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిఫల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 653 / 2021

తెనాలి అరుణ - వాది
-Vs-
పెరుగు విజయలక్ష్మి
మరియు వగైరాలు - ప్రతివాదులు

To,
D1- **పెరుగు విజయలక్ష్మి,** W/o Late **నిరంజన్ కుమార్,**
D2- **పెరుగు పూజిత దివ్య,** D/o Late **నిరంజన్ కుమార్,**
D3- **పెరుగు లాలస,** D/o Late **నిరంజన్ కుమార్,**
R1 to R3 R/o శ్రీ శ్రీనివాస రెసిడెన్సీ, ఫ్లాటు నెంబరు 102, అలహాబాద్ బ్యాంకు దగ్గర, కుంచనపల్లి గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా.

అమ్మా,
పై నెంబరు దావాలోని పరిహారం డిక్రీకోరి మీ మీద వాది దావా దాఖలు చేసియుండుట వలన మీరు స్వతహాగా గానీ, మీ నుంచి సంపూర్ణముగా సంజాయిషీ పొందిన లాయర్ ద్వారా గానీ సదరు పిటిషన్ ప్రత్యుత్తరములు చెప్పగలందులకు **తే06-04-2023దిన** వాయిదా వేయబడి ఉన్నది. కావున పై తేదీన **ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టువారి ఎదుట హాజరై మీ సంజాయిషీని వ్రాతమలకంగా తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీ యందు మీరు హాజరు కాకుండా తప్పినయెడల మీ పరోక్షమందు పై దావాను తీర్మానించెదరు.

వాయిదా: **06-04-2023**
(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
వాది తరపు అడ్వకేట్లు
కందుకూరు-523105
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT :: CHEVELLA
O.S. No. 141 of 2017

Between:-
Mr. Neti Venkatanarasimha, ...PLAINTIFF
AND
M/s. Prestige Avenues Limited & 5 Others .. DEFENDANTS

To
Kothamasu Ekanand S/o. Sri K.Prasad Rao, Aged 60 years, Occupation: Business, R/o. 3-29-40/B, 2nd Lane, Krishna Nagar, Guntur, Guntur District, A.P.

Take notice that the plaintiff has filed a suit bearing O.S.No.141/2017 on the file of the Senior Civil Judge, at Chevella, R.R.Dist. against you seeking declaration of title and cancellation of sale deed bearing document No.3026/2010 dt.03-10-2010 registered in the office of the Sub Registrar, Chevella, R.R.Dist. and cancellation of registered agreement of sale cum general power of attorney bearing document No.4029/2014 dt.07-10-2014 registered in the office of the Sub Registrar, Chevella, R.R.Dist. in respect of the suit scheduled property and the matter is posted on **28-03-2023** for your appearance.

(BY ORDER OF THE HONOURABLE COURT)

Chevella, Dt.23-03-2023.
Shaik Mahaboob Vali
(COUNSEL FOR PLAINTIFF)

Court Notice
IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE::GUNTUR
I.A.No:460/2021 in O.S.No:1242 / 2020

Between:
State Bank of India, SMEC ,Guntur, Rep.by its Chief Manager ....Petitioner/Plaintiff
AND
M/s.Vasavi Sarees,Rep.by its Prop. Nandhipati Hemanth Gopala Krishna Murthy ... Respondent / Defendant

To,
M/s.Vasavi Sarees,Rep.by its Prop. Nandhipati Hemanth Gopala Krishna Murthy, R/o.# 8-19-1/14,Arundathi Nagar, Kakani Road, Guntur.

పై నెంబరు దావాలోని I.A.No:460/2021ని to set aside Ex-parte dismissal order రెస్టోర్ కోరుచూ దాఖలు చేసిన పిటీషనులో రెస్పాండెంట్ /ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు/ సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:20-04-2023 న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:20-04-2023

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.
సెల్: 9849084816

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No. 329/22

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER. ... Petitioner/Disputant
AND
Shaik Dastagiri And Others ... Respondents/Opponents

To,
Respondents/Opponents No.1
Shaik Dastagiri S/o Shaik Saida, H.No 7-17-316/10, Sri Nagar 7/7 Guntur, Guntur (Dist)

పై నెంబర్ పిటిషన్ నందు నీవు 1 వ రెస్పాండెంట్ అయి ఉన్నావు. పై పిటిషన్ లో కోర్టు నుండి నోటీసులు నీకు పంపియున్నను తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై పిటిషన్ లో నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది. 25-03-2023 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా కానీ లేదా నీ వకీలు ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు ఉంటే తెలుపుకొనవలసినది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

ఇట్లు.
P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.



అవార్డును అందుకుంటున్న అరుణ్‌కుమార్ మహంతి

డాక్టర్ అరుణ్ కుమార్ మహంతికి ఉగాది పురస్కారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఎఎంజి డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన ఉగాది వేడుకల్లో పురస్కారాన్ని రాష్ట్ర జల వవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ప్రదానం చేశారు. మహంతిని మంత్రితోపాటు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ జి.శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, జెసి శ్యాం ప్రసాద్, ఎఎస్‌పి బిందుమాధవ్ తదితరులు మహంతినిలు సత్కరించారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

భవన శిథిల భాగం తొలగింపు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పాత గ్రంథాలయం భవనంలో శిథిలమైన డోన్ భాగాన్ని మున్సిపల్ ఇబ్బంది ఎట్టకేలకు బుధవారం తొలగించారు. కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉన్న గ్రంథాలయం భవనం పూర్తిగా శిథిలమైంది. భవన నిర్మాణ కార్మికుల అడ్డాగా ఉండే ఈ సెంటర్ నిత్యం జనాభాతో రద్దీగా ఉంటుంది. ఈ క్రమంలో ఆ భవనం నుండి పెచ్చులు ఎప్పుడు ఊడి పడతాయోనని స్థానికులు నిత్యం ఆందోళనకు గురవుతుంటారు. దీనిపై సిపిఎం నాయకులుసైతం మున్సిపల్, గ్రంథాలయం అధికారులతోపాటు ఆర్‌డిఒకూ పలుమార్లు విన్నవించారు. ఇటీవల వర్షానికి బైపాస్ రోడ్డు వైపు శిథిలమైన డోమ్ సిమెంటు పెచ్చులూడి ఇనుప చువ్వలపూడిపడ్డాయి. దీనికి కొద్దిసేపటి క్రితమే అక్కడ నుండి కొంతమంది వెళ్లిన వెంటనే ఇది జరగడంతో ఎవరికీ ప్రమాదం వాటిల్లలేదు. దీంతో స్పందించిన అధికారులు భవనంలోని శిథిలమైన డోమ్ భాగాన్ని తొలగించారు. ఇంకా అనేక భాగాలు తొలగించాలి ఉందని, వాటనీ తీసేయాలని స్థానికులు కోరుతున్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వివిధ సంఘాల నాయకులు

చలో ఢిల్లీ కరపత్రం ఆవ్కిరణ

ప్రజాశక్తి - నకరికల్లు

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 5వ తేదీన నిర్వహించే చలో ఢిల్లీని జయప్రదం చేయాలని వివిధ ంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు కరపత్రాలను మండల కేంద్రమైన నకరికల్లులో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం మండల కార్యదర్శి జి.పిచ్చారావు, పిడిఎం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట నాయక్, జి.బాల, ఎంసిపిఐయు నాయకులు జి.కుమారి, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ షేక్ మస్తానన్‌వలి, మార్తమ్మ సుభాని పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తిని కొనసాగించాలి

- విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల పిలుపు
- జిల్లా వ్యాప్తంగా భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సభలు

సత్తెనపల్లిలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పిస్తున్న విద్యార్థులు, నాయకులు

ప్రజాశక్తి - నరసరావుపేట

బ్రిటిష్ పాలనను, వారి దోపిడీని ఎదిరించి, సోషలిజమే లక్ష్యంగా భగత్‌సింగ్ పోరాడారని, స్వాతంత్ర్య ఉద్యోమంలో పోరుసాగించి 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ఉరికంభం ఎక్కిన యువ కిశోరం భగత్ సింగ్ అని ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.ఆయికుమార్ అన్నారు. భగత్‌సింగ్ నుండి నేటి యువత స్ఫూర్తి పొందాలని, ప్రశ్నించడం, సమస్యలపై పోరాడడం నేర్చుకోవాలని అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ప్రాంగణంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ఉరితీసే ముందు చివరి కోరికగా 5 నిమిషాలు చదువు కోసం కేటాయించిన అధ్యయనశీలి భగత్ సింగ్ అని కొనియాడారు. ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ పట్టుదల, అధ్యయనం, లక్ష్యంపై విశ్వాసం, ప్రజా శ్రేయస్సు వంటి సామాజిక దక్పథం అలవర్చుకోవాలని, సమాజం కోసం పాటుపడడమే భగత్‌సింగ్‌కు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. మోడీ సహకారంతో దేశ సంపదను అదానీ కొల్లగొడుతున్నాడని, 32 మంది ప్రాణత్యాగం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కును కేంద్రం అమ్మేస్తోందని చెప్పారు. ఉద్యోగాల పేరుతో యువతనూ మోసం చేశారన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం పెంచాలని, దేశ స్వాతంత్ర్యాన్ని, ఔన్నత్యాన్ని, దేశ సంపదుపు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ నాయకులు గుంటూరు విజయకుమార్, పి.వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వై.రాధాకష్ణ, వై.గోపాలరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనాథ్, అజ్జత్, సాధిక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌విఆర్ ట్యూషన్స్ సెంటర్లో, సుందరయ్య కాలనీలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు కొవ్వొత్తులు వెలిగించి నివాళు లర్పించారు. డివైఎఫ్ఐ నాయకులు ఎం.హరిపోతురాజు, కార్తీక్, ఆకాష్, సాంబయ్య, రాజకుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక పండరిపురంలోని భారతరత్న హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి సభ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు యు.సిద్ధు మాట్లాడుతూ ప్రాణం కంటే దేశమే ముఖ్యమని భగత్‌సింగ్ భావించాడని, దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబాన్ని ఎక్కాడని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తినే నేటి తరం అలవర్చుకోవాలన్నారు. యుటిఎఫ్ నాయ కులు పార్థసారథి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కె.రమాదేవి. యడ్లపాడు మండల అధ్యక్షులు గణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నకరికల్లు

స్థానిక ప్రజాసంఘాల కార్యాల యంలో భగత్ సింగ్, సుఖదేవ్ రాజ్‌గురు వర్ధంతినిని నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళు లర్పించారు. షేక్ సైదా, కోటా నాయక్, జి.పిచ్చారావు, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులోని పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రంలో భగత్‌సింగ్ వర్ధంతి సభ నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పిం చారు. సిపిఎం నాయకులు ఎం.సీతారా మయ్య, కె.రోశయ్య, సిహెచ్ నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, వై.పుల్లయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండలంలోని చంద్రాజుపాలెం పిహెచ్‌సిలో నిర్వహించిన వర్ధంతి సభలో ఆరోగ్య విస్తరణాధికారి శిఖా శాంసన్ మాట్లాడారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.మణికుమారి, ఆప్తమిలిక్ ఆఫీసర్ ఎస్.సత్యనారాయణ, ఆరోగ్య అధికారి చట్టూ శ్రీనివాసరావు, ఫార్మసిస్ట్ శ్రీవల్లి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలో సిపిఎం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి సభ నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడారు. కుల, మతతత్వాలకు వ్యతిరేకంగా అందరూ సమానంగా బతికే రోజుల కోసం భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. తొలుత భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఎం.నవీన్ కుమార్, డి.సుబ్బారావు, పి.సత్యనారాయణ, మోదిన్ వలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని నార్నెపాడులోని బొడ్డురాయి సెంటర్‌లో, మాదలలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సభ నిర్వహించారు. చిత్ర పటాలకు వాసు చందు మాస్టారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ మాట్లాడారు. భగత్‌సింగ్ ఆశయాలను నేటి పాలకులు తుంగలో తొక్కుతున్నారని, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడు తున్నారని అన్నారు. వీటికి వ్యతిరేకంగా యువత, అన్ని రంగాల ప్రజలు పెద్దఎత్తున ఉద్యమించాలన్నారు. కార్యక్ర మంలో ఎన్.సాంబశివరావు, కె.ప్రభాకర్ రావు, అప్పారావు, మస్తాన్‌రావు, పెద్దిరెడ్డి, నాగేశ్వరరావు, సీతారామిరెడ్డి, ఐ.సాంబశి వరావు, శ్రీనివాసరావు, ప్రకాశరావు పాల్గొన్నారు.

నకరికల్లు

అమరావతి

చిలకలూరిపేట

మాచర్ల

ముప్పాళ్ల మండలం నార్నెపాడు

యడ్లపాడు

బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం పిహెచ్‌సిలో

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక సిఐటియు కార్యాలయంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు పూలమాలలేసి నివాళు లర్పించారు. సిఐటియు నాయకులు శోభన్‌కుమార్ మాట్లాడారు. బి.మహేష్, వై.సురేష్, బి.వెంకటరావు, నారాయణ, బత్తుల మహేష్ పాల్గొన్నారు.

పొలంలో వడగండ్లు.. పంటంతా నేలపాలు

ప్రజాశక్తి - యడ్లపాడు

పొలంలో రాలిపడిన మిర్చి పంటను పరిశీలిస్తున్న నాయకులు

అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో ప్రభుత్వం ఆదుకోవాలని మిర్చికి ఎకరాకు రూ.లక్ష పరిహారం ఇవ్వాలని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. వడగండ్ల వానతో మండలంలోని కారుచోల, జాలాది, గుత్తావారిపాలెంలో పంట దెబ్బతిన్న పొలాలను సంఘం నాయకులు బుధవారం పరిశీలించారు. బాధిత రైతులు పెద్ది వీరయ్య, పెద్ది విజయ్‌కాంత్, కల్లూరి భూషయ్య, గొట్టం నాగయ్య పొలాలను సందర్శించి మొక్కల నుండి రాలిపడ్డ మిరప కాయలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాము ఆర్మూర్ రకం విత్తనాలను రూ.10 వేలకు, 26-26 రకం విత్తనాలను రూ.15 వేలకు కొనుగోలు చేశామని, ఎకరాకు రూ.26 వేలు ముందుగా కౌలు చెల్లించి సాగు చేపట్టామని చెప్పారు. ఎకరాకు రూ.2 లక్షల వరకూ పెట్టుబడి అయ్యిందని, పంట బాగా పండి ఎకరాకు 30-35 క్వింటాళ్ల దిగబడి వస్తుందని అనుకుంటుండంగా ఉన్నట్టుండి వడగండ్ల వాన వచ్చిందని చెప్పారు. 20 క్వింటాళ్ల వరకూ పంట నష్టపోయామని, ఇప్పుడున్న ధరల ప్రకారం ఎకరాలకు రూ.3-4 లక్షల వరకూ తాము నష్టపోయామని రైతులు వాపోయారు. అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ చెట్ల కాయలన్నీ కింద పడిపోయాయని, రైతుల పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. పంట దెబ్బతిన్న పొలాలను వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు పరిశీలించి నష్టంపై ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. వీటితోపాటు మొక్కజొన్న రైతులూ నష్టపోయారని, ఎకరాకు రూ.25 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశీలనలో నాయకులు కె.రామారావు, జె.శంకరావు, ఎన్.కాళిదాసు, రామస్వామి, పద్మారావు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

పాతగుంటూరు సిఐటియు ఆఫీసులో

మంగళగిరిలో

తాడేపల్లిలో

ఆత్మకూరులో

పెదనందిపాడులో

దుగ్గిరాలలో

ఫిరంగిపురంలో

తుళ్లూరులో


మేడికొండూరులో

పాతగుంటూరులో

ప్రగతినగర్‌లో

అవగాహన ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-గుంటూరు

బ్రిటీష్ సామ్రాజ్య వాదాన్ని గడగడలాడించి, స్వాతంత్ర్యం కోసం చిన్న వయస్సులోనే అశువులు బాసిన భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ భగత్‌సింగ్ దేశం కోసం తృణ ప్రాయంగా ప్రాణాలు అర్పించార న్నారు. భగత్ సింగ్ దేశంలో కుల, మత తత్వాలకు అంటరానితనానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించా లని, సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి ఉద్యమించాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. స్వాతంత్రానంతరం నాటి పాలకులు ప్రభుత్వ రంగాన్ని నిర్మిస్తే నేడు కేంద్రంలోని అధికారంలో వున్న బి.జె.పి. ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ కేంద్రంలో బి.జె.పి అధికారంలోకి వచ్చాక నిత్యజీవితావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగి పోయాయని, అవినీతి కుంభకోణాలు పెరిగాయని, మతం, పేరుతో పేదల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారని చెప్పారు. అనంతరం దేశ రక్షణ కోసం కుల, మత ప్రాంతీయ తత్వాలకు వ్యతిరేకంగా, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సిపియం నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, సుధీర్, కృష్ణ, కిరణ్, కృష్ణకాంత్, ఖాసింషహీద్, ముత్యాలరావు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నగరంలో విస్తృతంగా భగత్‌సింగ్ వర్ధంతి

ప్రజాశక్తి-గుంటూరు : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఇన్నర్ రింగురోడ్డులోని భగత్‌సింగ్ విగ్రహానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.కిరణ్, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్ ,ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు రూపస్, సుధీర్, నాయకులు సమీర్, గణేష్, ప్రకాష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సిఐటియు నివాళి..: పాతగుంటూరు సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన వర్ధంతి సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు షేక్.హుస్సేన్‌వలి, కె.శ్రీనివాసరావు, నాయకులు వేముల దుర్గారావు, జిల్లా క్యాదర్శులు నన్నపనేని శివాజీ, బి.ముత్యాలరావు, ఎం.భాగ్యరాజు, ఎన్.రమేష్‌బాబు పాల్గొన్నారు.

సుందరయ్య నగర్, ప్రగతి నగర్, పాతగుంటూరులో..

స్థానిక 41వ వార్డులోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో చిల్డ్రన్స్ క్లబ్, కాలనీ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి సభ నిర్వహించారు. సుందరయ్య నగర్ అధ్యక్షులు షేక్.మస్తాన్‌వలి భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సిపియం నగర కమిటీ సభ్యులు షేక్.ఖాసిం షహీద్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రజానాట్యమండలి నాయకులు గోనే లూదర్‌పాల్ ప్రసంగించారు. కార్యక్రమ ంలో సిపియం నాయకులు ఆది నికల్సన్, కామిశెట్టి ఆంజనేయులు, నాయుడు పద్మ, నవీన, షేక్.ఖాజాబి, మల్లేశ్వరి, ఆదిలక్ష్మి, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. స్థానిక మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డులోని ప్రగతి నగర్‌లో, చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్యూషన్ సెంటర్‌లో భగత్‌సింగ్ వర్ధంతి సభ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, సిఐటియు నగర కార్యదర్శి కె.శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. పాతగుంటూరులో సిపియం నాయకులు ఎల్.అరుణ, కార్తీక్, డి.లక్ష్మీనారాయణ తదితరులు భగత్‌సింగ్‌కు నివాళిలుర్పించారు.

అవగాహన ఆధ్వర్యంలో..:అవగాహన సంస్థ, భగత్‌సింగ్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో కొత్తపేటలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, స్వాతంత్ర్య సమరయోధుల వారసులు నడింపల్లి గురుదత్, ఎంవి భగత్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సిఐటియు నాయకులు జెవి రాఘవులు అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మంగళగిరి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, డివైఎఫ్ఐ నాయకులు ఎస్ గణేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు నితిన్, ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసియేషన్ నాయకులు కే బుజ్జిబాబు, జి కోటేశ్వరావు, కే వెంకట్రావు పాల్గొన్నారు. తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

గుంటూరులో భగత్ సింగ్ విగ్రహానికి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నివాళి

ప్రజాశక్తి - మంగళగిరిరూరల్ : ఆత్మకూరు గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్ర పటానికి డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కృష్ణకాంత్, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మంగళగిరి మండల అధ్యక్షుడు గడ్డం అజయ్ కుమార్, భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వుద్దంటి దుర్గారావు అధ్యక్షతన సభ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చిట్టేల సీతారామాంజనేయులు, వెంగళ రామారావు, చిట్టేల గిరిధర్ రావు, వద్ది సుబ్రహ్మణ్యం, ఆనందం బాబ్జి, గౌరబత్తుల లక్ష్మి కోడూరు సుజాత, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : తుళ్లూరులో సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతి కార్యాలయం సమీపంలో జరిగిన కార్యక్రమంలో భగత్ సింగ్ చిత్రపటానికి పుతుంబాక అజయ్‌కుమార్ పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి, నాయకులు పేరం బాబురావు, ఎస్ కె జానీ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : మండలంలోని తుమ్మపూడిలో నిర్వహించిన భగత్ సింగ్ వర్ధంది సభలో ఆయన చిత్రపటానికి సిపిఎం నాయకులు జెట్టి బాలరాజు, వి సాంబశివరావు, ఎం నాగమల్లేశ్వరరావు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

పెదనందిపాడు : భగత్ సింగ్ వర్ధంతి సభ పెదనందిపాడులో సిపిఎం మండల కార్యదర్శి డి రమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి డి శ్రీనివాసరావు, నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, చుక్కా యానాదులు, పి భువనేశ్వరి, మద్దూరి రమణ, కొత్త వెంకటశివరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి:నేటి యువతరానికి భగత్‌సింగ్ జీవితం స్ఫూర్తిదాయకమని వక్తలు కొనియాడారు. పట్టణంలోని ప్రకాష్‌నగర్ సిఐటియు కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, జయరావు, ప్రభు, ఎం.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -మేడికొండూరు : మేడికొండూరు మండలంలో పేరేచర్ల నికో ఆయిల్ మిల్లు వద్ద భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవుల చిత్రపటాలకు కౌలు రైతు సంఘం అధ్యక్షులు బి రామకృష్ణ, నాయకులు ఎస్‌కె భాష, ఎండి సాదిక్, కె శ్రీనివాసరెడ్డి, ఎం వెంకటేష్ పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-ఫిరంగిపురం : ఫిరంగిపురం మండలంలోని పొనుగుపాడుతో నిర్వహించిన సభలో భగత్ సింగ్ చిత్ర పటానికి నాగార్జున యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ పాతూరి సీతారామంజనయులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు ఫిరంగిపురం మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, రైతు సంఘం నాయకులు వై.నాగేశ్వరావు, వి.కోటిలింగయ్య, పి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ నిధులతో మరమ్మతులు

ప్రజాశక్తి - మంగళగిరి

ఎంటిఎంసి కార్పొరేషన్ నిధులతో అదనపు జిల్లా కోర్టు మరమ్మతులకు హైకోర్టు గురువారం అనుమతి మంజూరు చేసింది. నియోజకవర్గ ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి ప్రత్యేక చొరవతో ఇటీవల మంగళగిరికి అదనపు జిల్లా కోర్టు మంజూరైన విషయం విదితమే. అదనపు జిల్లా కోర్టుకు ప్రత్యేక శ్రద్ధతో కార్పోరేషన్ నిధులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఆర్కే కు మంగళగిరి బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొడ్డక బ్రహ్మానందరావు, తోట నరసింహారావు, ఉపాధ్యక్షుడు జొన్నాదుల లెనిన్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్‌డి ఖాసిం, ఎంఇఒ లక్ష్మీనారాయణ

ఉర్దూ పాఠశాలల్లో అధికారుల పరిశీలన

ప్రజాశక్తి-కొల్లిపర

మండలంలోని కొల్లిపర, మున్నంగి, పిడమర్రు గ్రామాల్లోని మండల పరిషత్ ఉర్దూ ప్రాధమిక పాఠశాలలను గురువారం ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎండి. ఖాసిం, ఎంఇఒ లక్ష్మీనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థుల ఎఫ్ఎ 4 పత్రాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఉర్దూలో బోధించాలని, ఎఫ్ఎ-4 మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొల్లా రాజమోహన్ రావు

గుంటూరు ఛానల్‌కు వెంటనే నిధులు కేటాయించాలని

రేపు నల్లమడ రైతు సంఘం దీక్షలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించే కార్యక్రమానికి ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజ మోహన్ రావు డిమాండ్ చేశారు. గురువారం పెదనందిపాడులోని కొల్లా వెంకయ్య గ్రంథాలయంలో నల్లమడ రైతు సంఘం నాయకులు యార్లగడ్డ అంకమ్మ చౌదరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాజ మోహన్ రావు మాట్లాడుతూ అధికారంలో ఉన్న పార్టీల నాయకులు ఎన్ని వాగ్దానాలు చేసినా పనులు ముందుకు నడవడం లేదన్నారు. తక్కువ ఖర్చుతో 50,000 ఎకరాల సాగు నీరు, 50 గ్రామాల ప్రజలకు తాగునీరు లభించే ఈ ఛానల్ పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు . భూసేకరణ నిమిత్తం రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం వెంటనే భూసేకరణకు నిధులు కేటాయించి, రైతుల అభ్యంతరాలను పరిశీలనలోకి తీసుకొని భూసేకరణ జరిపి సదరు కాంట్రాక్టు సంస్థకు కాలువ తీసే నిమిత్తం అప్పజెప్పాలని కోరారు. అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యేలోపు దీనిపై ఒక ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈనెల 25 శనివారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో ఉదయం 9 గంటలకు జరిగే సామూహిక నిరాహార దీక్షలో అన్ని గ్రామాల రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి యార్లగడ్డ అంకమ్మ చౌదరి, నర్రా బాలకృష్ణ, ముద్దన రాఘవయ్య, ప్రొఫెసర్ గుంటూరు విజయకుమార్, బండి నాగేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో కొల్లా రామన్, కొల్లా వెంకయ్య చౌదరి, కొమ్మలపాటి రవి, బండి వెంకట సుబ్బారావు, లావు సత్యం, గుగ్గిలం సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ వేధిస్తున్నట్లు ఫిర్యాదు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

తనను తహశీల్దార్ కె.నగేష్ మానసికంగా వేదిస్తున్నట్లు ఆర్‌డిఒ బిఎల్ఎన్ రాజకుమారికి నైట్‌వాచ్ మెన్ షేక్ సాయిబా సాహెబ్ ఫిర్యాదు చేశారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, అదేమని అడిగితే సస్పెండ్ చేస్తానని బెదిరిస్తున్నారని చెప్పారు. ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నాని వాపోయాడు. వాచ్‌మెన్ ఫిర్యాదుపై తహసీల్దార్‌ను ఆర్‌డిఒ వివరణ కోరారు. పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. అయితే వాచ్‌మెన్ ఆరోపణలు అవాస్తవమని తహశీల్దార్ చెబుతున్నారు.

పంట నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - నాదెండ్ల

వర్షాల వల్ల మిర్చి, అరటి, జామ తమలపాకు రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని, అయినా పంటనష్టాన్ని అధికారులు ఇంకా అంచనా వేయలేదని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు విమర్శించారు. గతంలో పంట నష్టపోయిన వారికి ఇప్పటికీ పరిహారం రాలేదని అన్నారు. ఈ మేరకు మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెంలో దెబ్బతిన్న పొలాలను పుల్లారావు పరిశీలించి మాట్లాడారు. గతంలో తమ పార్టీ అధికారంలో ఉండగా రైతులకు టార్ఫాలిన్ పట్టాలను అందించామని, ప్రస్తుత ప్రభుత్వం వాటిని నిలిపేసిందని అన్నారు. పట్టాలు లేక రైతులు పంటను చాలా నష్టపోయారని చెప్పారు. గతంలో వర్షాలప్పుడు పైర్లు దెబ్బతినగా వాటిని పీకి మళ్లీ వేశారని, ఇప్పుడూ పంట వానపాలు కావడంతో ఆత్మహత్యే శరణ్యంగా రైతులు ఆవేదనలో ఉన్నారని అన్నారు. వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

అనారోగ్యంతో భవన నిర్మాణ కార్మికుడు మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

నివాళులర్పిస్తున్న నాయకులు

పట్టణంలోని 19వ వార్డుకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు తోట సీతారామయ్య (52) గురువారం తెల్లవారుజామున మృతిచెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సీతారమయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సీతారామయ్య భౌతికకాయాన్ని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాదరావు ఇతర నాయకులు, కార్మికులు సందర్శించి నివాళులర్పించారు. ప్రసాదరావు మాట్లాడుతూ నెలల తరబడి పనుల్లేకపోవడంతో సీతారామయ్య కుటుంబం గడవడం కష్టమైందని, ఈ క్రమంలో అనారోగ్యానికి గురవడం, వైద్యానికీ డబ్బు లేకపోవడంతో సరైన వైద్యం చేయించుకోలే మృతి చెందినట్లు చెప్పారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల కష్టాలను ప్రభుత్వం ఇకనైనా గుర్తించాలని, ఇసుక సరఫరాను సరళతరం చేసి ఉపాధి కల్పించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. అనారోగ్యం బారిన పడిన కార్మికులకు మెరుగైన వైద్యాన్ని అందించి కాపాడాలని కోరారు. నివాళులర్పించిన వారిలో కార్మికులు సాల్మన్ రాజు, షేక్ సైదులు, వెంకటప్పయ్య, నాగరాజు వెంకట్రావు ఉన్నారు.

'గ్రామోదయం' సమస్యల పరిష్కారానికి ఆదేశం

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గొట్టిపాళ్లలో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ 'గ్రామోదయం' కార్యక్రమం కింద గత శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా తన దృష్టికి వచ్చిన సమస్యలు, వాటి పరిష్కారంపై సంబంధిత అధికారులతో కలెక్టరేట్ నుండి గురువారం వర్చువల్‌గా సమీక్షించారు. గొట్టిపాళ్ల రెవెన్యూ గ్రామం వరుసపెంటలో సుమారు 200-250 మంది రైతులకు అసైన్డ్ పట్టాల మంజూరు కోసం రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టి అందించాలన్నారు. జెండాపెంటలో ఎయిర్టెల్ సిగ్నల్ టవర్ అవసరంపై సంబంధిత శాఖల అధికారులు సంయుక్త సర్వే చేయాలనానరు. బంగారుపెంట గ్రామంలో సుమారు 20 కుటుంబాలు చేపల వేటవీత్తిలో ఉండగా వారిని అటవీ అధికారులు అడ్డుకుంటున్నారనే విషయంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిరిగిరిపాడుకు సంబంధించి అటవీ భూముల్లో సాగు చేసుకుంటున్న వారికి అసైన్డ్ పట్టాలు అందించేలా సర్వే చేసి తనకు నివేదించాలని చెప్పారు. రచ్చమల్లపాడు అటవీ భూముల్లో సాగుచేస్తున్న సుమారు 50 నుండి 200 మంది రైతుకు హద్దులు చూపించడంతోపాటు అసైన్డ్ పట్టాలు ఇవ్వాలని చెప్పారు. గుండ్లపాడులో సుమారు 200 ఎకరాల అడవి భూముల్లో సాగు చేసుకుంటూ రైతులకు హద్దులు చూపించే విధంగా రాళ్లు నాటించడానికి సర్వే చేయాలన్నారు. మందాడి గ్రామంలో 1226.56 ఎకరాలను గుర్తించామని, డి ఫారెస్టేషన్ అనంతరం 224.29 ఎకరాలకు హద్దులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

సంక్షేమ పథకాల అమలుపై జెసి సమీక్ష

అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై వివిధ శాఖల అధికారులతో జెసి శ్యాంప్రసాద్ వర్చువల్‌గా సమీక్షించారు. జగనన్న భుహక్కు, భూ రక్ష పథకం ద్వారా జరుగుతున్న రీసర్వే పనులు వేగంగా పూర్తి చేయాలని, భూ హక్కుల స్వచ్ఛీకరణ (ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్), భూ హక్కు పత్రాల పంపిణీ, సర్వే కొలతల దరఖాస్తుల పరిశీలన - పరిష్కారం, వ్యవసాయ భూముల పంపిణీ, ఎవన్ టైం కన్వర్షన్ (ఓటిసి) పనులు 100 శాతం పూర్తి చేయాలని చెప్పారు. లంక భూములపై వెంటనే విచారణ చేసి అర్హత కలిగినవారికి పట్టాలు మంజూరు చేయాలని చెప్పారు. ప్రభుత్వ భూముల్లో వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నవాటిని గుర్తించి అర్హత కలిగిన రైతులకు పట్టాలు మంజూరు చేయాలన్నారు. భూముల (సాదా బైనామా) అగ్రిమెంట్‌పై కొనసాగుతున్న భూములను విచారణ చేసి వారికి హక్కు కల్పిస్తూ రిజిస్ట్రేషన్‌కు కృషి చేయాలన్నారు. ఇందుకోసం వారం రోజులు సమయం తీసుకోవాలని సూచించారు. ఒక కుటుంబానికి ఒకటికి మించి రేషన్ కార్డు ఉంటే తొలగించాలని, రేషన్ పంపిణీలో అక్రమాలను నివారించాలని చెప్పారు.

అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్షిస్తున్న కలెక్టర్

ప్రధాని మోడీ బొమ్మలు దహనం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

రాహుల్ గాంధీపై సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పును దేశమంగా ఖండిస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ మేరకు స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో పిసిసి భ్యులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాదంశెట్టి వేదాద్రి, పట్టణ అధ్యక్షులు జ్ఞాన్‌రాజ్ పాల్, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ ఖాజావలి విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో రాజకీయ విమర్శలను బూచి గా చూపిస్తూ తీర్పు ఇవ్వటం అన్యాయమన్నారు. 2019 ఎన్నికల సందర్భంగా కర్ణాటకలో జరిగిన బహిరంగ సభలో రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టి విదేశాలకు వెళ్లిన మోడీ ఇంటి పేర్లు గల వారిని విమర్శించినందుకు సూరత్‌లో బీజేపీ ఎమ్మెల్యే తప్పుడు కేసు పెట్టారని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యం ఏ స్థాయిలో ఉందో ప్రజలు, మేధావులు ఆలోచించాలని కోరారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ప్రధాని మోడీ చిత్ర పటాన్ని దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడారు. నాయకులు ఎస్.కృష్ణారావు, మాబు జాని, పూర్ణ, నాగేంద్ర, జాన్ కాల్విన్, శ్రీను, రమేష్, రవికిషోర్, ప్రేమ్ పాల్గొన్నారు.

నరసరావుపేటలో మోడీ బొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి పెదకూరపాడు

పెదకూరపాడులో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశాయి. రాహుల్ గాంధీపై మోడీ ప్రభుత్వం తప్పుడు పరువు నష్టం దావా వేయించి రెండేళ్ల జైలు శిక్ష విధించడాన్ని నిరసిస్తూ పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంటా గోపి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. షేక్ బొల్లారం సుభాని, సయ్యద్ జానీ, షేక్ అబ్దుల్ రహీం, అష్రాఫ్ పఠాన్ పాల్గొన్నారు.

సివిల్ జడ్జిగా నకరికల్లు వ్యక్తి

ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లుకు చెందిన కొమ్మువరపు వెంకట శివప్రసాద్, సువర్చలాదేవి ద్వితీయ కుమారుడు సాయిహరీష్‌బాబు జిడ్జిగా ఎంపికయ్యారు. తెలంగాణ హైకోర్టులో మార్చి 15వ తేదీన జరిగిన ఇంటర్వ్యూలో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు గురువారం తెలిపారు. హరీష్‌బాబు నరసరావుపేటలోని ఎడ్యుకేర్‌లో ఇంటర్మీడియట్, హైదరాబాద్ ఐసిఎఫ్ఐఎ యూనివర్సిటీలో బిబిఎ ఎల్ఎల్‌బి పూర్తి చేశారు. గుంటూరులో ప్రముఖ సీనియర్ న్యాయవాది జూపూడి రంగరాజు వద్ద లా ప్రాక్టీస్ చేశారు. తండ్రి వెంకట శివప్రసాద్ నరసరావుపేట మండలం లింగంగుంట్ల గ్రేడ్-1 కార్యదర్శిగా పని చేస్తున్నారు. హరీష్‌బాబు జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడంపై పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

చలో ఢిల్లీ జయప్రదం కోసం ప్రచారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిలదీసేందుకు 5వ తేదీన నిర్వహించే చలోఢిల్లీని జయప్రదం చేయాలని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాద్‌రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం సత్తెనపల్లి పట్టణంలోని గడియార స్తంభం వద్ద, గార్లపాడు బస్టాండ్ సెంటర్ వద్ద భవన నిర్మాణ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు నూర్‌బాషా సైదులు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉషోదయ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఉషోదయ కళాపరిషత్ సత్తెనపల్లి ఆధ్వర్యంలో పలువురికి ఉగాది పురస్కారాలు అందజేశారు. ఉషోదయ కళా పరిషత్, సత్తెనపల్లి, వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య అధ్యక్షతన మండలంలోని గుడిపూడిలో ఉషోదయ ఉగాది పురస్కారాల వేడుకలు బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది బత్తుల ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 60 మంది రంగస్థల కళాకారులకు, కళాపోషకులకు, సంగీత, సాహిత్య కళాకారులకు, సేవా రంగంలో పేరు గాంచిన పలువురు ప్రముఖులకు, అభ్యుదయ రైతులకు ఉషోదయ ఉగాది పురస్కారాలు ప్రదానం చేసి సత్కరించారు. సభకు పిన్నమనేని పాములయ్య అధ్యక్షత వహించగా జి.అచ్యుతరావు, కె.పుల్లారావు, బాబు, పి.రమణయ్య, రచయిత ఎన్నార్ జక్కం, నటులు జె.రత్నరజు, బివీ లక్ష్మయ్య, డాక్టర్ కె.నాగేశ్వరరావు, ఎం.రాంబాబు, కె.శ్రీనివాసరావు, జి.అమర్‌నాథ్, ఎం.సాంబశివరావు, పి.సత్యన్నారాయణరాజు, మన్సూర్ ఆలీ, ఇ.వి.ప్రసాద్, ఎం.నరసింహప్రసాద్, పి.రామకోటయ్య, రామకృష్ణ, కె.రంజిత్‌కుమార్, పెద్దబ్బాయి, రాహుల్ గౌతం పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై నిరసన, వినతి

ప్రజాశక్తి - చిలకలూరిపేట : ఐజెయు పిలుపు మేరకు సేవ్ జర్నలిజం డే సందర్భంగా చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ఏపీడబ్ల్యూజే ఆధ్వ ర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నిరసన తెలిపారు. నాయకులు షేక్ మస్తాన్‌వలి, బాజ్జీరావు మాట్లా డుతూ జర్నలిస్టులకు వేతన భద్రత చట్టం ద్వారా వేతన భద్రత కల్పించాలని, జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇంటి నివేసన స్థలాలు ఇవ్వాలని కోరారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు.

ప్రజాశక్తి - మాచర్ల : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేయగా ఎపియుడబ్ల్యూజె మాచర్ల నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు బి.పాపారావు, పి.జాన్‌ఖాన్, సీనియర్ జర్నలిస్టు టి.సాంబశివరావు మాట్లాడారు. అనంతరం డిప్యూటి తహశీల్ధార్ బాషాకు వినతిపత్రాన్ని అందజేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం.రాంబాబు, నాయకులు పి.వెంకటేశ్వర్లు, బి.చంద్రారెడ్డి పాల్గొన్నారు.

వాటర్‌ట్యాంక్ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - మాచర్ల

తాగునీటి సమస్య పరిష్కారానికి స్థానిక నెహ్రూనగర్‌లో నిర్మిస్తున్న 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంక్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఇంజనీర్లతో కలిసి పరిశీలించారు. చైర్మన్ మాట్లాడుతూ బుగ్గవాగు రిజర్వాయర్ నుండి వచ్చే నీటిని ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న ట్యాంక్ ద్వారా నెహ్రూనగర్‌లో నివాసం ఉండే ప్రజలకు అందిస్తామని చెప్పారు. పలు అంశాలపై పబ్లిక్ హెల్త్ ఇఇ శ్రీనివాసరెడ్డి, డిఇ రవికుమార్, ఎఇ సామేలుతో చర్చించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ టి.కిషోర్, వైస్ చైర్మన్ పి.నరసింహరావు, నాయకులు, కౌన్సిలర్లు కోటిరెడ్డి, రామాంజిరెడ్డి, శ్రీనివాసరావు, కో-అప్షన్ సభ్యులు అల్లీ జీవన్ పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'కి తరలిరండి

ప్రజాశక్తి-తాడేపల్లి

వ్యవసాయం కార్పొరేట్ పరం కాకుండా మోడీ ప్రభుత్వం అవలంభిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమానికి కార్మిక, కర్షకులు తరలిరావాలని సిఐటియు రాష్ట్ర నాయకులు పి.అజయ్‌కుమార్ పిలుపనిచ్చారు. గురువారం రాత్రి ఉండ వల్లిలో కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వ్యాపార సంస్థలు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీని యర్ నాయకులు జొన్నా శివశంకర రావు, డి.వెంకటరెడ్డి, జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని కోరారు. కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి పర్మినెంట్ ఉద్యోగ విధానాన్ని తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు దొంతిరెడ్డి వెంకట రెడ్డి, బూరుగ వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాసరెడ్డి, లక్ష్మణరావు,

సమావేశ:లో మాట్లాడుతున్న వై.నేతాజి

కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉండవల్లి కూడలిలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని మోడీ ప్రభుత్వ విధానాలు ధ్వంసం చేస్తున్నాయని మండిపడ్డారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పొలాల్లో మోటార్లు పెట్టే విధానాన్ని విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాజధాని డిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి, సీనియర్ నాయకులు జొన్నా శివశంకరావు, వి.వెంకటేశ్వరరావు, పి.రాఘవులు,, టి.బసివిరెడ్డి, సిహెచ్.సుందరరావు తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి పట్టణంలోని బోసు బొమ్మ సెంటర్ ప్రాంతంలో కరపత్రాలను బి.గోపాల్‌రెడ్డి, టి.నాగే శ్వరరావు, ఎండి బాబ్జీ, టి. రామారావు, పి. కృష్ణ, రాజబాబు, పి.మహేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో ప్రచారాన్ని ఉధృతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. యూనియన్ ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ అధ్యక్షతన పాతగుంటూరులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. నేతాజి మాట్లాడుతూ బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. సమావేశంలో

ఉండవల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు నాయకులు పి.అజయ్‌కుమార్

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస రావు, వి. దుర్గారావు, షేక్.హుస్సేన్‌వలి, కార్యదర్శులు నన్నపనేని శివాజీ, బి. ముత్యాలరావు, బి.లక్ష్మణరావు, యం. భాగ్యరాజు, నిమ్మకూరి రమేష్‌బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

తుళ్లూరులో 'చలో ఢిల్లీ' కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు పుతుంబాక అజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం రైతు ధర్నా శిబిరంలో ఆయన మాట్లాడుతూ,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ అమరావతి రాజధాని కోసం ఉద్యమిస్తున్న రైతులు, మహిళలు అభినందనీయులని అన్నారు. .రైతాంగం పం డించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, కార్మికులను యజ మానులకు బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లు తెచ్చారని,ఈ విధానాలకు వ్యతి రేకంగా ప్రజలు పెద్దఎత్తున ఆందోళనలకు సిద్ధం కావాలని కోరారు. ఢిల్లీలో జరిగే ర్యాలీలో రాజధాని నుండి రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని అజయ్ కుమార్ కోరారు. పారిశుధ్య కార్మికులతో జరిగిన సమా వేశంలో కూడా ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సిఐ టియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి, సిఐటియు నాయకులు పేరం బాబు రావు,షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఫిరంగిపురం

పొనుగుపాడులో 'చలో ఢిల్లీ'కార్యక్రమ కరపత్రాలను గ్రామంలోని కార్మికులు, రైతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి యస్.ఎం.వలి, భాస్కరరావు, కిషోర్, నాగేశ్వర రావు, పేరయ్య, కృష్ణ పాల్గొన్నారు.

పొనుగుపాడులో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కార్మికులు, రైతులు

25న నూతక్కిలో పసుపు రైతుల సదస్సు

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

ఈ నెల 25వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటలకు మండలంలోని నూతక్కిలోని వేణుగోపాలస్వామి గుడి వద్ద పసుపు రైతుల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకర్ గురువారం తెలిపారు. సదస్సును జయప్రదం చేయాలని కోరారు. దుగ్గిరాల పసుపు యార్డులో పసుపు కొమ్ములు ఒక క్వింటా సగటు ధర రూ.4,300 నుండి రూ.5,800 వరకు వుండగా, కాయ ధర రూ.4,300 నుండి రూ.5,475 వరకు రేట్లు ఉన్నాయని, ఈ ధర రైతుకు గిట్టుబాటు కాదని అన్నారు. ఒక ఎకరాకు పసుపు ఉత్పత్తి ఖర్చు కౌలుతో సహా రూ. లక్షా 50 వేల నుండి రూ. లక్షా60వేల వరకు అవుతుందని, పెట్టుబడి కూడా రైతుకు రావడం లేదని అన్నారు. పసుపు ఔష ధీకరణగా పనిచేస్తుందని,. దీని నుండి కాస్మోటిక్స్, సబ్బులు, రం గులు మొదలైనవి తయారవుతుండటంతో వీటి ధరలు మాత్రం విపరీతంగా పెరిగాయి కానీ, రైతు పండించిన పసు పునకు మాత్రం ధర లేదన్నారు. కేంద్రప్రభుత్వం క్వింటా పసుపు రూ.10 వేలుగా ధర నిర్ణయించి పసుపు రైతును ఆదుకోవాలని కోరారు. ఆయా డిమాండ్లతో జరిగే సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు.

పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోండి

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు గురువారం పరిశీలించారు, వరగానిలో కట్టా అయ్యప్ప అనే రైతు మూడు ఎకరాలు పొలం కౌలుకు తీసుకొని మిరప పంట సాగు చేశారు, ఎరువులు, పురుగు మందులు, తడుపులు, కౌలు, వ్యవసాయం నిమిత్తం పెట్టుబడి రూ.5 లక్షల వరకు ఖర్చు చేశారని తెలిపారు. తెగుళ్ళు, అధిక వర్షాల వల్ల 90 శాతం పంట దెబ్బతిందని, మిగిలిన కొద్ది పంట ను కోయడానికి కోత కూలి కూడా రాలేదని, పెట్టుబడి పూర్తిగా నష్టపోవాల్సి వచ్చిందని కన్నీటి పర్యంతమయ్యారు, ప్రభుత్వ పథకాలు కూడా కౌలు రైతులకు వర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట శివరావు మాట్లాడుతూ అకాల వర్షాలు వల్ల మండలంలోని మిర్చి, పొగాకు, శనగ, మొక్క జొన్న పంటలు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం సమగ్రంగా పంటల బీమా పథకం అమలు

వర్షాలకు దెబ్బతిన్న మిర్చి పొలాలను పరిశీలిస్తున్న ఏపి రైతు సంఘం నాయకులు

చేసి ఉంటే రైతులకు నష్ట పరిహారం వచ్చి కొంత వెసులుబాటుగా ఉండేదని అన్నారు. వ్యవసాయ శాఖాధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి తెలియపరిచి, రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు, కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు పి.సుధీర్, రైతు నాయకులు సిహెచ్ యానాదులు, సిహెచ్ సురేంద్ర, రైతులు జి.అమ్మయ్య, వై.సుబ్బారావు, కె.పోతురాజు, కె.సుబ్బారావు, కె.అంకారావు, కె.విద్యాసాగర్ పాల్గొన్నారు.

'రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సీఎం'

ప్రజాశక్తి-తెనాలి: భూములు దోచుకోవడానికి వైజాగ్ రాజధాని అంటూ జగన్ చెప్పుకొస్తున్నారని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ముఖ్య మంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడని మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ వ్యాఖ్యానించారు. పట్టణంలో ఎన్టీఆర్ శతాబ్ది ఉత్స వాలను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా ఉగాదిని పురస్కరించుకొని రూరల్ గ్రామం అంగలకుదురులో టిడిపి నాయకులు ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల పేరిట గ్రామ పంచాయతీ పాలకవర్గం ,మాజీ పాలకవర్గ సభ్యుల సత్కార సభను బుధ వారం రాత్రి నిర్వహించారు. కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు గ్రామంలో తొలుత భారీ ర్యాలీ నిర్వ హించారు. గ్రామ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో కన్నా,, తదితరులు మాట్లాడారు.

దర్శకుడు ధర్మారావుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్: మాజీ మంత్రి ఆల పాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరుగు తున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్ లో గురువారం ఎన్టీఆర్ నటించిన జీవితచక్రం చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. రోజుకొక కళాకారుడుని సన్మానించే కార్యక్రమంలో ప్రముఖ రచయిత, కళాకారుడు, దర్శకుడు భూపతి ధర్మారావు ను పట్టణ టిడిపి నాయకులు ఈదర వెంకట పూర్ణచందు, వి సుబ్బా రావు, ఎన్ వెంకటరత్నం, బి నిర్మల క్లారా, ఎస్ సాంబ శివరావు సత్కరించి జ్ఞాపిక అందించారు.

తొలగించిన సెక్యూరిటీ గార్డులను పనిలోకి తీసుకోండి

ప్రజాశక్తి-మంగళగిరి

ఎయిమ్స్ లో పనిలో నుండి తొలగించిన 71 మంది సెక్యూరిటీ గార్డులను వెంటనే తిరిగి పనిలోకి తీసుకోవాలని కోరుతూ గురువారం ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి టిప్పర్ల బజార్లో, ఎయిమ్స్ గేటు వద్ద కరపత్రాలు పంపిణీ చేశారు. గత నాలుగేళ్లుగా చేస్తున్న సెక్యూరిటీ గార్డులను అక్రమంగా తొలగించారని అసోసియేషన్ నాయకులు అన్నారు. అవినీతి కూడా చోటు చేసుకుందని అన్నారు. ఎయిమ్స్ అడ్మినిస్ట్రేషన్ అధికారి, సెక్యూరిటీ సూపర్వైజర్ అవినీతి పాల్పడినట్లుగా తెలి పారు. కార్యక్రమంలో ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసియేషన్ కార్యదర్శి పి.శివశంకర్, కోశాధికారి, పి.సాంబశివరావు, సహాయ కార్యదర్శి ఆర్ సాంబశివరావు, కమిటీ సభ్యులు కె. బుజ్జిబాబు, కె. వెంకట్రావు, టి.రాంబాబు పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన ఆంజనేయ యోగ ధ్యాన మండలి తెనాలి శాఖ వ్యవస్థాపకులు కిశోర్ గురూజీ ఆధ్వర్యంలో స్థానిక కొత్త పేట కోర్టుల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తులసి ఆకుల చలి వేంద్రాన్ని 11వ అదనపు జిల్లా జడ్జీ జి.మాలతి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిశోర్ మాట్లాడారు. జిల్లా జడ్జి జి.మాలతి ఆంజనేయ ధ్యాన యోగ మండలి సేవా దృక్ప థాన్ని అభినందించారు. జడ్జిలు అబ్దుల్ షరీఫ్ , మహమ్మద్ రహంతుల్లా , సూపరింటెండెంట్ రాఘవయ్య , మెహముద్, న్యాయవాదులు టి.శ్రీనివాసరావు, జగదీశ్వరాంబ పాల్గొన్నారు.

భవిష్యత్తులో డ్రోన్‌లదే హవా

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

డ్రోన్ ల నిర్మాణంలో కెఎల్ విశ్వవిద్యాలయం కీలక మైలు రాయిని చేరుకుందని విశ్వవిద్యాలయం వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారధిరవ్మ అన్నారు. గురువారం జరిగిన కెఎల్ గరుడ క్లబ్ అధ్వర్యంలో పారంభమైన డ్రోన్ వర్క్ షాపులో ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో కెఎల్ యు తరుపున రద్దీగా ఉన్న రోడ్లపైన అధిక ట్రాఫిక్ సమాచారాన్ని ఇతర ప్రాంతాలకు అందించడమే కాకుండా ట్రాఫిక్ ను క్లియర్ చేసే సార్థ్యం కలిగిన డ్రోన్ ను తమ విద్యార్థులు తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు.డ్రోన్ టెక్నాలజీపైన విద్యార్థుల సామర్థ్యం భేష్ అని భారత డ్రోన్ పితామహుడిగా పేరు గాంచిన మిలిండ్ రాజ్ అన్నారు. ఓపెన్ ఎయిర్ మైదానంలో నిర్వహించిన డ్రోన్ల విన్యాశాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన కెఎల్ యు విద్యార్థులను అభినందించారు. మూడు రోజుల పాటు జరుగుతున్న డ్రోన్ టెక్నాలజీలో మిలింద్ రాజ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు డ్రోన్ తయారిపైన మరింత శాస్త్ర సాంకేతిక సమాచారంతో పాటు డ్రోన్ల తయారీకి ఉపయోగించే సామాగ్రిని కూడా ఆయన అందించనున్నట్లు తెలిపారు. అసక్తి కలిగిన వారు కెఎల్ యు కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యాపకులను సంప్రదించాలన్నారు. డ్రోన్ టెక్నాలజీపై పనిచేసే కెఎల్ యు గరుడ క్లబ్ నిర్వహించిన డ్రోన్ వర్క్ షాప్ లో ఈనెల 23 నుండి 25 వరకు కెఎల్ యు లో జరుగుతుందన్నారు. .

శివరామ్‌ప్రసాద్‌కు రాజారామ్ సాహితీ పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు : ప్రముఖ సాహితీవేత్త, అభ్యుదయ రచయితల సంఘం నాయకులు డాక్టర్ పరుచూరి రాజారామ్ సాహితీ పురస్కారానికి ఈ ఏడాది ప్రముఖ కథా, నవలా రచయిత, సిహెచ్.శివరామ్ ప్రసాద్(వాణీశ్రీ) ఎంపికయ్యారని అరసం రాష్ట్ర కార్యదర్శి కె.శరశ్చంద్ర జ్యోతిశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజారామ్ 83వ జయంతి సందర్భంగా ఈనెల 26న సాయంత్రం 6 గంటలకు స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ కార్యాలయ ప్రాంగణంలో జరిగే డాక్టర్ పరుచూరి రాజారామ్ జయంతి సభా కార్యక్రమంలో పురస్కార ప్రదానం జరుగుతుందన్నారు. అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో శివరామ్ ప్రసాద్ రచించిన రైతేరాజు బాలల కథా సంపుటి ఆవిష్కరణ ఉంటుందన్నారు. కావున సాహితీవేత్తలు, రచయితలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సిఎంఎ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ ప్రభంజనం

ప్రజాశక్తి-గుంటూరు : ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్స్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సిఎంఎ ఫలితాల్లో ప్రముఖ విద్యాసంస్థ మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు అఖిల భారత స్థాయిలో ప్రభంజనం సృష్టించారని సంస్థ అడ్మిన్ అడ్వైజర్ మోహన్ తెలిపారు. సిఎం ఇంటర్‌లో మొదటి 50 ర్యాంకులలో ఆలిండియా 6వ ర్యాంకుతోపాటు, ఇతర ర్యాంకులు సాధించిన విద్యార్థులు 14 మంది ఉన్నారన్నారు. అలాగే సిఎంఎ ఫైనల్ ఫలితాలలో ప్రకటించిన మొదటి 50 ర్యాంకులలో ఆలిండియా 14వ ర్యాంకుతోపాటు, ఇతర ర్యాంకులు సాధించిన విద్యార్థులు 14 మంది ఉన్నారన్నారు. సిఎంఎ ఇంటర్, సిఎంఎ ఫైనల్స్ ఫలితాలలో మొదటి 50 ర్యాంకులలో 28 ర్యాంకులు కైవసం చేసుకున్న ఏకైక విద్యాసంస్థ మాస్టర్‌మైండ్స్ అని తెలిపారు. ఈ విజయం ద్వారా మాస్టర్‌మైండ్స్ మరే ఇతర విద్యాసంస్థకూ అందనంత ఎత్తుకు ఎదిగినట్లు భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ర్యాంకర్లను మోహన్ అభినందించారు.

వైద్యంలో సాంకేతికతకు ప్రాధాన్యం

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న డాక్టర్ విద్యాసాగర్

ఆధునిక వైద్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానం ప్రధాన పాత్ర పోషిస్తుందని, అందుకు అనుగుణంగా ఇంజినీరింగ్ విద్యార్థులు తమ ప్రతిభా నైపుణ్యంతో అధునాత వైద్య పరికరాల ఆవిష్కరణ దిశగా నూతన ఆలోచనలు చేయాలని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ కె.గోపీచంద్ అండ్ కె.అక్కమ్మ మెడికల్ సొసైటీ సహకారంతో నిర్వహించిన బయోమెడికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ అడ్వాన్సెస్ ఇన్ ఇఎన్‌టి వర్క్‌షాప్‌కు, తల, గొంతు, సంబంధిత శస్త్ర వైద్య నిపుణులు సాగర్, ఇఎన్‌టి హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ విద్యాసాగర్ రామకృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆధునిక వైద్యరంగంలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థుల పాత్రను, వైద్య రంగంలో ఉపయోగిస్తున్న సాకేంతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాల పనితీరును ఆయన వివరించారు. రోగి ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు శరీర అంతర్భాగాల్లోకి అతి సూక్ష్మ లేజర్ లైటింగ్‌తో కూడిన పరికరాన్ని పంపించటం జరగుతుందన్నారు. అతి సూక్ష్మ పరికరాలను విదేశాల నుండి దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతి చేసుకునే స్థాయికి ఎదగాలన్నారు. రోబోటిక్ సహాయంతో వైద్య రంగంలో శస్త్ర చికిత్సలు చేసే స్థాయికి టెక్నాలజీ పెరిగిందని, కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ పేర్కొన్నారు. కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ ప్రసంగించారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో ఎక్కడా త్రాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, తాగునీటి సరఫరాపై ఏఈల వారీగా సమగ్ర నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ చాంబర్‌లో నగరంలో తాగునీటి సరఫరా, అభివృద్ధి పనులలో ఇతర శాఖల సమన్వయం, పార్క్‌ల అభివృద్ధి తదితర అంశాల పై జిఎంసి ఇంజినీరింగ్, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎక్కడా తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని, ఏఈలు సచివాలయ ఎమినిటి కార్యదర్శుల ద్వారా తమ పరిధిలో తాగునీటి సరఫరాపై సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. ప్రతి వార్డులో వార్డు పేరు కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గాంధీ పార్క్ పనులు పూర్తి చేసి ఈ నెలలోనే ప్రారంభానికి సిద్దం చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్.ఈ. భాస్కర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్‌ఓ డాక్టర్ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీల్లో నెహ్రూనికేతన్‌కు పతకాల పంట

ప్రజాశక్తి- తెనాలి : అంతర్జాతీయ ఒలంపియాల్లో నెహ్రూ నికేతన్ విద్యార్థులు సత్తా చాటారు. ఏకంగా 34 మంది పథకాలను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి నిర్వాహకులు పంపిన మెడల్స్, ప్రశంసా పత్రాలను విద్యార్థులకు అందించి వారిని అభినందించారు. ఢిల్లీకి చెందిన ఎడ్యు హీల్ ఫౌండేషన్ సంస్థ గతేడాది సైన్స్, గణితం, ఇంగ్లీష్, జీకే విభాగాలలో అంతర్జాతీయ స్థాయిలో ఒలంపియాడ్ నిర్వహించారు. పాఠశాల నుంచి పాల్గొన్న బాల బాలికలలో 34 మంది మెడల్స్ సాధించారు .వారిలో 21 మందికి గోల్డ్ మెడల్స్, ఆరుగురికి రజితం ,ఏడుగురికి కాంస్య పథకాలు లభించినట్లు మురళి కాంత్ వెల్లడించారు. విద్యార్థులు బట్టి విధానానికి స్వస్తి పలికి ప్రణాళికా బద్ధమైన ప్రయోగాత్మక అభ్యసనాలకు అలవాటు పడిన నేపథ్యంలో ఇలాంటి ఫలితాలు సాధ్యమైనట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో డైరెక్టర్ మురళి కాంత్

భళా.. ఉగాది బాలోత్సవం

అంచనాలకు మించి తరలివచ్చిన చిన్నారులు

బహుమతి ప్రదానోత్సవంలో పిన్నమనేని, ఇంద్రాణి తదితరులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్లో అసలైన ఉగాది పండుగ ఉట్టి పడింది. కాన్ఫిడెన్స్ అపార్ట్మెంట్ అసోసియేషన్ తాడేపల్లి, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో ఉగాది బాలోత్సవానికి పిల్లలు, తల్లిదండ్రులు పోటెత్తారు. నిర్వాహకుల అంచనాలకు మించి పెద్దలు పిల్లలు తరలిరావడంతో అసలైన ఉగాది పండుగ అరవిందాలో చోటుచేసుకుంది. బాలోత్సవం ప్రారంభం సందర్భంగా సి ఏ ఏ టి అధ్యక్షులు జి ఎస్ ఆర్ మోహన్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించి, బాలోత్సవం ప్రారంభం అయినట్లు ప్రకటించారు. విచిత్ర వేషధారణ ల కోసం ఏర్పాటుచేసిన గది చాలక పదుల సంఖ్యలో పిల్లలు తల్లిదండ్రులు బయట నిలబడాల్సి వచ్చింది. వేదిక ముందు ఉన్న బాల బాలికల ప్రదర్శన అయిన తర్వాత బయట ఉన్నవాళ్ల తమ తమ ప్రదర్శనలు ప్రదర్శించారు. మాతభూమి కోసం ప్రాణాలను సైతం అర్పిస్తామని భగత్ సింగ్ వేషధారణలో ఒకరు, దేశ స్వాతంత్రం కోసం మన్యం ప్రజల గుండెల్లో నిలిచిన అల్లూరి వేషధారణలో మరొకరు, స్వాతంత్ర పోరాటంలో మెరిసిన ఝాన్సీ లక్ష్మీబాయి, పలువురు బాల బాలికలు తమ ప్రదర్శనలు వచ్చిన ఆహుతులను ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు. అకాడమిక్ పోటీలకు సంబంధించి మూడు సంవత్సరాల బాలబాలికల నుండి పది సంవత్సరాల బాలబాలికల వరకు తమ తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. కోలాటం ప్రదర్శనలు హైలెట్గా నిలిచాయి. మెయిన్ స్టేజి వద్ద ప్రదర్శించిన జానపద కళారూపాలు, కూచిపూడి నత్యాలు, పెద్ద ఎత్తున జరిగాయి. వందలాదిమంది ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బాలోత్సవములో పాల్గొని, విజయవంతం చేశారు. బాలత్వంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి (జూనియర్, సబ్ జూనియర్, బేబీ జూనియర్) ప్రశంసా పత్రాలు, నిర్వాహకులు అందజేశారు. జూనియర్ సీనియర్ విభాగాలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్ తో పాటు, మెడల్స్, మెమొంటోలు, అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధాన సభకు మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం అధ్యక్షులు వివి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పర్యావరణ శాస్త్రవేత్త తుమ్మల శ్రీ కుమార్ మాట్లాడుతూ పిల్లల్ని వారి వారి ఇష్టాలకు అనుగుణంగా ఎదగనివ్వాలని కోరారు. రాష్ట్ర బాలోత్సవ కన్వీనర్ పిన్నమనేని మురళీకష్ణ మాట్లాడుతూ జీవితానికి చదువు చాలా ముఖ్యమని, పిల్లలు ఒత్తిడి లేకుండా ఇష్టప డే వాతావరణం రావాలని ఆకాంక్షించారు. సామాజిక చైతన్యం పెరగాలని కోరారు. అరవింద హైస్కూల్ ప్రిన్సిపాల్ బి ఇంద్రాణి మాట్లాడుతూ బాలల్లో ఉన్న ప్రతిభ వెలికితీయడానికి బారోత్సవాలు నిర్వహిస్తున్న వారికి అభినందనలు తెలిపారు. మంగళగిరి విజే డిగ్రీ కళాశాల ప్రగడ రాజశేఖర్ మాట్లాడుతూ సాంస్కృతిక రూపాలు సెల్ఫోన్, ఇంటర్నెట్లు టీవీల ద్వారా పిల్లలకు అందుతున్నాయని అన్నారు. ఆంధ్ర కళ నాటక సమితి అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ బాలోత్సవాల ద్వారా పిల్లల్లో మానసిక వికాసం పెంపొందుతుందని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వడ్డేశ్వరం గ్రామ ప్రముఖులు ఎస్కే కాలేషా, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కార్యదర్శి పి శ్రీలక్ష్మి, ఇర్ల వెంకటేష్, పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ముందుగా వేదికపైకి వక్తలను మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి ఆహ్వానించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ఆవరణలో ఉన్న చాగంటి చంద్రశేఖర రెడ్డి, (రాజా) విగ్రహానికి ఎస్.కె కాలేశా, ఇతర ప్రముఖులు గజమాల వేసే నివాళులర్పించారు.

ఇంటర్ పరీక్షల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.గురువారం ఉదయం స్థానిక మార్కెట్ సెంటర్‌లోని హిందూ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందుగా కళాశాలలో ఏర్పాటు చేసిన సీసీ టీవి ద్వారా పరీక్షలు జరుగుతున్న తీరును, అనంతరం గదులలో విద్యార్థులు పరీక్ష రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటు చేసిన ఫస్ట్ ఎయిడ్ కిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15న ప్రారంభమైన పరీక్షలు ఏప్రిల 4వతేదీ వరకు కొనసాగుతాయన్నారు. పరీక్షలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరుగకుండా చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్ కుసూచించారు.కార్యక్రమంలో ఇంటర్ బోర్డు ఆర్ఐఓ జి.సునీత, డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌రత్నశేఖర్, కస్టోడియన్ ఆర్.మరియదాసు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, తహశీల్దార్ సాంబశివరావు పాల్గొన్నారు.

పన్నులపై వడ్డీ మాఫీని వినియోగించుకోండి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం ఏక మొత్తంగా ఆస్తి, ఖాళీ స్థల పన్నులు చెల్లిస్తే, వాటిపై ఉన్న వడ్డీని మాఫీ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులకు మరో 8 రోజుల్లో గడువు ముగియనున్నదని, లైసెన్స్డ్ టెక్నికల్ ఇంజినీర్లు భవన నిర్మాణ యజమానులకు తెలియచేసి పన్ను రాయితీని వినియోగించుకునేలా చూడాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి కోరారు. గురువారం కమిషనర్ ఆదేశాల మేరకు సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ జిఎంసి ప్రదాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎల్‌టిపిలతో పన్ను వసూళ్ళు, పన్ను రాయితీపై ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. సిటీ ప్లానర్ మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న భవన యజమానుల నుండి ఖాళీ స్థల పన్ను వసూళ్ళకు ఎల్.టి.పి.లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పన్ను రాయితీ ద్వారా ఖాళీ స్థల యజమానులకు భారీ మొత్తంలో లబ్ది చేకూరుతుందన్నారు. కొందరు ఖాళీ స్థల యజమానులు ఏళ్ల తరబడి పన్ను చెల్లించకుండా ఉన్నారని, వారికి పెద్ద మొత్తంలో వడ్డీ జమ అయ్యిందని, వారికి కూడా పన్ను రాయితీ ద్వారా వడ్డీ మినహాయింపు వస్తుందని పేర్కొన్నారు. భవన నిర్మాణ దారులు కూడా నిర్మాణం పూర్తయ్యే వరకూ లేదా ఆక్యుపెన్సీ వరకూ వేచి చూడకుండా ఈనెల 31లోపు పన్ను చెల్లించాలని, లేకుంటే ఏప్రిల్ 1 నుండి పన్నుకు వడ్డీ కలిపి చెల్లించాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఎల్.టి.పి.లు తమకు క్షేత్ర స్థాయిలో జిఎంసి ద్వారా పరిష్కరించాల్సిన అంశాలను సిటీ ప్లానర్ దష్టికి తీసుకురాగా, త్వరలో కమిషనర్‌తో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ సిటీ ప్లానర్ కోటయ్య, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య పాల్గొన్నారు.

ఎల్‌టిపిలతో సమావేశమైన సిటీ ప్లానర్